Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 175 పేజీలు (Pages): 8 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

మంగళవారం, 17 - 2 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం: 2015

## అభివృద్ధిలో సహకారాన్ని అందించేందుకు భారత్ ముందడుగు: ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ:** భారత్ వేగవంతమైన అభివృద్ధికి ఏఐ సమ్మిట్ నిదర్శనమని, ప్రపంచ అభివృద్ధిలో సహకారాన్ని అందించేందుకు భారత్ ముందడుగు వేస్తుందని ప్రధాని మోదీ అన్నారు. సోమవారం నుంచి శుక్రవారం (ఫిబ్రవరి 20) వరకు ఢిల్లీలోని భారత్ మండపంలో ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్–2026 జరగనుంది. ఈ సమ్మిట్ ప్రారంభోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ సమ్మిట్‌కు హాజరు కావాల్సిందిగా ప్రపంచ నాయకులను, ప్రతినిధులను, పరిశ్రమల నాయకులను స్వాగతించారు. 'సర్వజన హితాయ, సర్వజన సుఖాయ' (అందరికీ సంక్షేమం, అందరికీ ఆనందం) అనే థీమ్‌తో జరుగుతున్న ఈ సమ్మిట్ గురించి ప్రధాని మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల పురోగతి కోసం కృత్రిమ మేథస్సును వినియోగించుకోవడం మన ఉమ్మడి నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ఇది ప్రగతిశీల భవిష్యత్తును రూపొందిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. విద్య, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, పాలన వంటి అనేక రంగాల్లో ఏఐ కీలక పాత్ర పోషిస్తుందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఈ సమ్మిట్ వల్ల డిజిటల్ సదుపాయాల కల్పన, శక్తివంతమైన స్టార్టప్‌ల ఏర్పాటు, అత్యాధునిక పరిశోధనలు వంటి పలు అభివృద్ధి కార్యక్ర మాల్లో భారత్ బాధ్యత మరింత పెరుగుతుందని ప్రధాని అభిప్రాయపడ్డారు. కాగా, శుక్రవారం వరకు ఐదు రోజుల పాటు జరగనున్న ఈ సమ్మిట్‌లో 45 దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటున్నారు.

## శబరిమలలో మహిళలకు ప్రవేశం.. 9 మందితో సుప్రీం ధర్మాసనం

**న్యూఢిల్లీ:** కేరళలోని శబరిమల అయ్యప్ప ఆలయంలోకి మహిళల ప్రవేశాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లపై 9 మంది న్యాయమూర్తుల సుప్రీంకోర్టు ధర్మాసనం ఏప్రిల్ 7 నుంచి విచారణ చేపట్టనుంది. మందిరంలోకి 10 నుంచి 50 ఏళ్లలోపు మహిళలకు శబరిమల శ్రీ ధర్మాశాస్త ఆలయం దశాబ్దాలుగా నిరాకరిస్తోంది. దీనికి 2018లో అత్యున్నత న్యాయస్థానం స్వస్తి చెప్పింది. అన్ని వయస్సుల వారికి ప్రవేశం కల్పిస్తూ తీర్పు ఇచ్చింది. అయితే ఈ అంశాన్ని విస్తృత ధర్మాసనానికి అప్పగించేందుకు 2020 ఫిబ్రవరి 10న సుప్రీంకోర్టు అంగీకరించింది. ఈ నేపథ్యంలో సంబంధిత పార్టీలు తమ వాదనలను మార్చి 14 లోగా అందజేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. 'తొమ్మిది మంది న్యాయమూర్తుల ధర్మాసనం శబరిమల సమీక్ష కేసుపై ఏప్రిల్ 7వ తేదీ ఉదయం 10 గంటల నుంచి విచారణ జరుపుతుంది. ఏప్రిల్ 22 వరకూ రెండు వారాల పాటు విచారణకు సమయం కేటాయిస్తున్నాం. రివ్యూ పిటిషనర్లు, వారికి సపోర్ట్ చేసే పార్టీ వాదనలను ఏప్రిల్ 7 నుంచి ఏప్రిల్ 9 వరకూ విచారిస్తుంది. రివ్యూను వ్యతిరేకించే వారి పిటిషన్లను ఏప్రిల్ 14 నుంచి ఏప్రిల్ 16 వరకూ వింటాం' అని సుప్రీంకోర్టు తెలిపింది. రిజాయిండర్ సబ్మిషన్లు ఉంటే ఏప్రిల్ 21న వింటామని పేర్కొంది.




**సమీక్షకు మద్దతు ప్రకటించిన కేంద్రం**

కాగా, పిటిషన్లపై సమీక్షకు తాము మద్దతిస్తున్నట్టు కేంద్రం సోమవారం నాడు ప్రకటించింది. ఈ అంశంపై కేరళలోని అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్) తమ వైఖరిని స్పష్టం చేయాలని కాంగ్రెస్ సారథ్యంలోని యూనైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) డిమాండ్ చేసింది. అయితే కోర్టుకు సమర్పించిన వివరాలను వెల్లడించలేమని సీపీఎం తెలిపింది.

## ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు అందుకున్న ఏడి ఇ శ్రీనివాసరావు

**హనుమాన్ జంక్షన్, (రాజధాని వార్తలు):** కుగ్రామాల్లో సైతం విద్యుత్ వినియోగదారులకు విశేష సేవలందిస్తున్న ఏపీ సీపీడీసీఎల్ హనుమాన్ జంక్షన్ సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బొజ్జగాని శ్రీనివాసరావు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలుసుకున్నారు. విద్యుత్ శాఖలో విశేష సేవలందిస్తున్న డి.ఇ.ఇ శ్రీనివాసరావును ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. హనుమాన్ జంక్షన్ సబ్ డివిజన్‌కు వచ్చిన అనతికాలంలో క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచి తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకున్నారు. ప్రభుత్వం ఆయన సేవలు గుర్తించి పలు అవార్డులు అందించింది.









**"న్యూ ఢిల్లీలో సోమవారం నాడు కృత్రిమ మేధస్సు ప్రభావ శిఖరాగ్ర సమావేశంకి హాజరు అయిన రాజధాని వార్తలు పత్రిక సంపాదకుడు పి.హుస్సేన్ ఖాన్"**

**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇంపాక్ట్ సమ్మిట్ - 2026 తరహాలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ కోసం రాష్ట్రం సృష్టిస్తున్న అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి సమ్మిట్ షోను నిర్వహించాలి.**

**- రాజధాని వార్తలు ఎడిటర్ - పి. హుస్సేన్ ఖాన్**

## నైస్...గుడ్...గ్రేట్-రాష్ట్రప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలపై గేట్స్ ప్రశంసలు









**అమరావతి, (రాజధాని వార్తలు):** బిల్ గేట్స్ అమరావతి పర్యటన. గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్ అమరావతి పర్యటన ఆసక్తికరంగా సాగింది. గత అనుభవాలను గుర్తు చేసుకుంటూ... భవిష్యత్ ప్రణాళికలపై చర్చించకునేలా బిల్ గేట్స్ పర్యటన జరిగింది. గేట్స్‌పై ఉన్న అపార గౌరవంతో నారా లోకేష్ సహా నలుగురు మంత్రులను గన్నవరం విమానాశ్రయానికి పంపి స్వాగతం పలికారు. సచివాలయంలో మొదటి బ్లాకులో స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బిల్ గేట్స్‌కు ఆత్మీయ స్వాగతం పలికారు. మొదటి బ్లాక్ వద్ద తనకు స్వాగతం పలికిన సీఎం చంద్రబాబును చూడగానే కారు దిగుతూనే హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ.. అంటూ గేట్స్ ముఖ్యమంత్రిని అప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం సహా ఇతర కెబినెట్ మంత్రులను బిల్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు పేరు పేరునా పరిచయం చేశారు. బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ సందర్భంగా తన ఛాంబర్లోకి వచ్చిన బిల్ గేట్స్‌కు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి నిలువెత్తు చిత్రపటాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు చూపించారు. శ్రీవారి ప్రాసస్త్యాన్ని.. తిరుమల క్షేత్రం గొప్పదనాన్ని బిల్ గేట్స్‌కు సీఎం వివరించారు. గేట్స్ ఫౌండేషన్ బృందంతో బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ అనంతరం ఆర్టీజీ సెంటర్‌కు గేట్స్‌ను తీసుకెళ్లిన ముఖ్యమంత్రి.. ఆ విభాగం పనితీరును వివరించారు. పాలనా వ్యవహారాల్లో, విపత్తుల్లో, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే విషయంలో అడ్వాన్స్ టెక్నాలజీని ఏ విధంగా వినియోగించుకుంటున్నామనే అంశాన్ని ఉదాహరణలతో సహా ముఖ్యమంత్రి వివరించారు. గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో కుప్పంలో చేపట్టిన సంజీవని ప్రాజెక్టు ప్రోగ్రస్‌ను ముఖ్యమంత్రి వివరించగా... దట్స్ నైస్ అంటూ మెచ్చుకున్నారు. ఆరోగ్య రంగంలో ఏఐ వినియోగం గురించి గ్రేట్ అంటూ గేట్స్ అభినందించారు. డేటా లేక్, వాట్సాప్ గవర్నన్స్ ద్వారా పౌర సేవలను సులభతరం చేయడాన్ని అభినందించారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలు తక్కువ ధరకే అందించగలిగితే... పేద వర్గాలకు ఎంతో మేలు జరుగుతుందని అభిప్రాయపడిన గేట్స్. అమరావతి రాజధాని ప్రణాళికలను.. బ్లూ-గ్రీన్ కాన్సెప్టును, అత్యాధునిక పద్ధతుల్లో ఫ్యూచర్ సిటీగా నిర్మిస్తున్న విధానాన్ని తెలుసుకున్న బిల్ గేట్స్ గ్రేట్ వర్క్ అంటూ రాజధాని మాస్టర్ ప్లాన్‌ను మెచ్చుకున్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఎటువంటి ప్రణాళికలతో రాజధాని నిర్మిస్తున్నామనే విషయాన్ని సీఎం చంద్రబాబు వివరించారు. రాజధాని ప్రాంతంలో మొత్తంగా గ్రీన్ ఎనర్జీనే వినియోగించే దిశగా... ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్టు గేట్స్‌కు సీఎం చెప్పారు. అనంతరం మంత్రులు, సెక్రటరీల సమావేశానికి గేట్స్‌ను తీసుకు వచ్చిన చంద్రబాబు... ప్రభుత్వ పాలసీలు, కార్యక్రమాలు, లక్ష్యాలపై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మైక్రో సాఫ్ట్ హైదరాబాద్‌కు రావడానికి దారి తీసిన పరిస్థితులపై కొద్దిసేపు చర్చ జరిగింది. ముఖ్యమంత్రితో పాటు.. గేట్స్ కూడా నాటి ఢిల్లీ సమావేశం... సీఎం చంద్రబాబు ప్రతిపాదనలు, అమెరికా వెలుపల తొలి డెవలప్మెంట్ సెంటర్ హైదరాబాద్ లో ఏర్పాటు కావడం గురించి సమావేశంలో ఉన్న మంత్రులు, సెక్రటరీలకు వివరించారు. తొలి మీటింగ్ లోనే చంద్రబాబు విజనరీ ఆలోచనలను తాను గమనించానని బిల్ గేట్స్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్ యాదవ్, సీనియర్ ఐఏఎస్ అధికారి అహ్మద్ బాబు బిల్ గేట్స్‌ను వివిధ అంశాలపై ప్రశ్నల ద్వారా బిల్ గేట్స్ అభిప్రాయాలు తెలుసుకున్నారు. అక్కడి నుంచి వ్యవసాయ క్షేత్రానికి వెళ్లిన బిల్ గేట్స్ బృందం సాగులో టెక్నాలజీ అమలు చేస్తున్న విధానాన్ని పరిశీలించి... ప్రశంసించారు. ప్రకృతి సాగు గురించి రైతులు అధికారులతో చర్చించిన బిల్ గేట్స్... ఆ పంట ఉత్పత్తులను పరిశీలించారు. చీడపీడలకు సంబంధించే వివరాలు అందించే AP-AIMS (ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ మేనేజ్మెంట్ సిస్టం) మొబైల్ యాప్ పనితీరును బిల్ గేట్స్ పరిశీలించారు. రైతు ఫోన్ ద్వారా ఈ యాప్‌ను ఉపయోగించి పంటకు వచ్చిన తెగులును గుర్తించడమే కాకుండా... డ్రోన్ ద్వారా మందుల పిచికారి చేసే విధానాన్ని కూడా గేట్స్ పరిశీలించారు. వ్యవసాయ క్షేత్రానికి వచ్చిన బిల్ గేట్స్‌కు రైతులు స్థానిక వంటకాలను రుచి చూపించారు.

## కోటప్పకొండలో ముగిసిన వికసిత భారత్, వందేమాతరం చిత్ర ప్రదర్శన






**పల్నాడు జిల్లా, (రాజధాని వార్తలు):** కేంద్ర ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో "వికసిత భారత్ – పల్నాడు పురోగతి మరియు వందేమాతరం 150 సంవత్సరాలు" ఇతివృత్తంతో కోటప్పకొండలో నిర్వహించిన చిత్ర ప్రదర్శన సోమవారం ఉదయం ఘనంగా ముగిసింది.

రెండు రోజుల ప్రదర్శనను నరసరావుపేట పార్ల మెంటు సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు ప్రారంభించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో వికసిత భారత్ నిర్మాణానికి చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, వందేమాతరం 150 సంవత్సరాలతో పాటు 20 నెలల్లో కూటమి ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల మీద సీబీసీ ఈ చిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేసింది. విలువైన సమాచా రంతో కూడిన వందేమాతరం గేయ చరిత్రకు సంబంధించిన చిత్రాలతో పాటు దేశ, రాష్ట్ర, పల్నాడు జిల్లా స్థాయి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడానికి సీబీసీ చేసిన కృషిని లావు శ్రీకృష్ణ అభినందించారు. సందర్శించిన విద్యార్థులు, ప్రజ లకు వందేమాతరం చిత్ర ప్రదర్శన, నూతన వీబీ జీ రామ్ జీ పథకం విశేషాలను సీబీసీ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్ రమేష్‌చంద్ర వివరించారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో గడచిన పదకొండున్నరేళ్లుగా దేశవ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను కూడా సందర్శకులకు ఆయన వివరించారు. విధుల్లో ఉన్న జిల్లా అధికారులు, విద్యార్థులు, ప్రజలు చిత్ర ప్రదర్శనను సందర్శించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం పాటు వి దుర్గారావు నేతృత్వంలోని శ్రీ షిర్డీ సాయిబాబా తోలుబొమ్మలాట బృందం పాటు వినోదాన్ని అందించింది. జాగరణలో ఉన్న భక్తులు వివిధ రామాయణ ఘట్టాలపై తోలుబొమ్మలాటను ఆసక్తిగా తిలకించారు.

# సీఎం పాలనా దక్షతకు బడ్జెట్ అద్దం పడుతోంది

**- రాష్ట్ర పునర్నిర్మాణానికి సీఎం కృషి చేస్తున్నారు - అన్ని విభాగాల సంక్షేమానికి బడ్జెట్‌లో పెద్దపీట వేశారు - బడ్జెట్ సందర్భంగా సీఎంని కలిసి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ**





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్మిర్మాణమే ధ్యేయంగా ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ ప్రజా రంజక పాలనకు నిదర్శనమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. శనివారం ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడుని కలిసిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు పాలనా దక్షతను కొనియాడారు. అన్ని వర్గాల బలోపేతమే లక్ష్యంగా బడ్జెట్ రూపొందించారన్నారు. చంద్రబాబు రూపకల్పన చేసిన స్వర్ణాంధ్ర - విజన్ 2047ను సాకారం చేసే దిశగా బడ్జెట్ ఉందన్నారు. గత ప్రభుత్వ అసమర్థ పాలన, నిర్లక్ష్యంతో ఆర్థికంగా కుదేలైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆర్థిక పరిపుష్టిని కలిగించే విధంగా బడ్జెట్ రూపొందించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ బడ్జెట్ అభివృద్ధి, సంక్షేమం, భవిష్యత్ దిశగా ముందుకు తీసుకెళ్లే దృఢ సంకల్పానికి ప్రతీకగా నిలిచిందన్నారు. ప్రతి కుటుంబం ముఖంలో చిరునవ్వు కనిపించాలనే ఆశయం, ప్రతి యువకుడికి అవకాశాలు కల్పించాలనే దృష్టి, ప్రతి రైతు కష్టానికి గౌరవం చేకూర్చాలనే నిబద్ధతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మౌలిక సదుపాయాల్లో వేగవంతమైన అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల సృష్టి వంటి అనేక అంశాలు సమతుల్యంగా ప్రతిఫలించాయనీ పేర్కొన్నారు. సంక్షేమం మరియు అభివృద్ధి అనే రెండు చక్రాలపై రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లే సమగ్ర దృక్పథం ఇందులో ప్రతిబింబిస్తోందని చెప్పారు.

ఇది నేటి అవసరాలను తీర్చడమే కాకుండా, రేపటి తరాలకు బలమైన పునాది వేస్తోందన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తోందని, విద్య, వైద్యం, వ్యవసాయం, పంచాయతీరాజ్, జల వనరులు, రహదారుల అభివృద్ధి, పింఛన్లు, ఐటీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా సంక్షేమానికి ఉదారంగా కేటాయింపులు జరిపి అభివృద్ధి పట్ల ప్రభుత్వ నిబద్ధతను నిరూపించారన్నారు.

## అట్టముక్కలతో శివలింగం శివుడు మర్రి ఆకులపై శివపార్వతుల చిత్రాలు కొబ్బరికాయపై శివుని చిత్రం... సోమా

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా మనుబోలు మండలం వీరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రముఖ చిత్రకారుడు తెలుగు పండిట్ సోమా పద్మా రత్నం మహాశివరాత్రిని పురస్కరించుకుని అట్టముక్కలతో శివలింగం శివుడు చిత్రాలు మర్యాకులపై శివపార్వతుల చిత్రాలు కొబ్బరికాయపై శివుని చిత్రం అద్భుతంగా వేశారు. ఫిబ్రవరి 15 ఆదివారం నాడు భారతదేశంలో మహాశివ రాత్రి జరుపుకుంటారు. ఈ రాత్రి శివుడికి అంకితం చేయబడిన ఆధ్యాత్మికంగా శక్తివంతమైన రాత్రి ఈ వార్షిక పండుగ హిందూ క్యాలెండర్లో అత్యంత పవిత్రమైన ఆచారాలతో ఒకటిగా పరిగణించబడుతుంది మరియు దేశవ్యాప్తంగా ఉపవాసం రాత్రంతా పూజలు ధ్యానం మరియు ఆలయ ఆచారాలతో గుర్తించబడుతుంది అని తెలిపారు.









# జిల్లా ప్రజలపై మహాశివుని ఆశీసులు మెండుగా ఉండాలి



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** శివం అంటే చైతన్యమని, శివుడు లింగాకారంలో ఉద్భవించిన పవిత్ర దినం మహాశివరాత్రి సందర్భంగా నెల్లూరు జిల్లా ప్రజలకు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా, కోవూరు ప్రజలపై మహా శివుని ఆశీస్సులు మెండుగా ఉండాలన్నారు. "ఓం నమశ్శివాయ" మంత్రోచ్ఛారంతో మన హృదయాలు పావనంగా మారాలన్నారు. అభిషేక ప్రియుడైన శివుడు ఆది దేవుడని కోరిన వరాలిచ్చే భోళా శంకరుడి అనుగ్రహంతో ప్రజల జీవితాలు ఆనందమయం కావాలని ఒక ప్రకటనలో ఆకాంక్షించారు. శివరాత్రి నాడు భక్తి శ్రద్ధలతో జాగరణ చేసి పరమేశ్వరుడిని ఆరాధించాలని కోరారు. శివతత్వం సర్వమానావాళికి సదా అనుసరణీయమని ఆయన పేర్కొన్నారు. శుభాలు కలిగించే ఆ శంకరుడి అనుగ్రహంతో నెల్లూరు జిల్లా పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

# రంజాన్ ఏర్పాట్లపై ఎమ్మెల్యే ప్రశాంతమ్మ అధికారులతో టెలి కాన్ఫరెన్స్

**- మసీదులు వద్ద మెరుగైన పరిశుద్ధ ఏర్పాట్లు చేయండి - విద్యుత్, తాగునీటి సరఫరాలో అంతరాయం రాకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలి**



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో కోవూరు నియోజకవర్గంలోని ముస్లిం సోదరులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు నియోజకవర్గంలోని అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపీడీవోలు, విద్యుత్ శాఖ మరియు గ్రామీణ తాగునీటి సరఫరా అధికారులతో ఆమె టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ మసీదుల వద్ద బ్లీచింగ్ చల్లడం, చెత్తను ఎప్పటికప్పుడు తొలగిస్తూ నిరంతరం మెరుగైన పారిశుద్ధ పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. ప్రార్థన సమయాల్లో విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు ముందే పూర్తి చేయాలన్నారు. మసీదుల వద్ద తాగు నీటి ఎద్దడి లేకుండా చూడాలని, నీటి సరఫరాలో ఎటువంటి అవాంతరాలు రాకుండా జాగ్రత్త పడాలని అధికారులను కోరారు. తహశీల్దార్లు మరియు ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ పంచాయతీ కార్యదర్శులు మరియు అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఎటువంటి అసౌక్యరం కలగకుండా చూడాలన్నారు. ఎక్కడైనా సమస్య తలెత్తితే నెల్లూరులోని తన కార్యాలయాన్ని సంప్రదించాలని ఆమె స్పష్టం చేశారు. పవిత్ర రంజాన్ నెలలో ముస్లిం సోదరులు ఉపవాసాలు ఉంటున్న నేపథ్యంలో వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత స్థానిక అధికారులపై ఉందన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో కోవూరు నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాల తాసిల్దారులు, ఎంపీడీవోలు, బుచ్చిరెడ్డిపాళెం మున్సిపల్ కమిషనర్ మరియు గ్రామీణ నీటిపారుదల శాఖ, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కీలక శాఖలకు భారీ కేటాయింపులు శుభపరిణామం

**- ఆర్థిక సవాళ్ల మధ్య ప్రజా శ్రేయస్సుకే ప్రాధాన్యం : ఎమ్మెల్యే కురుగొండ్ల**



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లను ఎదు ర్కొంటున్నప్పటికీ ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా 2026--27 బడ్జెట్ రూపొందించబడిందని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక శాఖలకు భారీ కేటాయింపులు చేయడం శుభపరిణామమని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రూ. 3,32,205 కోట్ల ప్రతిపాదనలతో 2026-27 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని తెలిపారు. వ్యవసాయం, నీటిపారుదల అనుబంధ రంగాలకు రూ.53,752 కోట్ల కేటాయింపులు చేయడం రైతాంగానికి ఊరట కలిగిస్తుందని చెప్పారు. ప్రజల సురక్షిత ప్రయాణానికి కీలకమైన రోడ్లు-భవనాల శాఖకు రూ.9,856 కోట్లు, ఆరోగ్య శాఖకు రూ.19,306 కోట్లు కేటాయించడం అభినందనీయమన్నారు. పంచాయతీరాజ్ శాఖకు రూ.22,942 కోట్లు, హోంశాఖకు రూ.9,165 కోట్లు ప్రతిపాదించడం అభివృద్ధి, శాంతిభద్రతలకు తోడ్పడుతుందని వ్యాఖ్యానించారు. సామాజిక న్యాయానికి ప్రాధాన్యంగా ఎస్సీ కాంపోనెంట్‌కు రూ.20,664 కోట్లు, గిరిజనులకు రూ.9,190 కోట్లు, బీసీలకు రూ.51,021 కోట్లు, మైనార్టీలకు రూ.6,090 కోట్లు కేటాయిం చడం సంతోషదాయకమన్నారు. జీఎస్‌డీపీలో 10.7 శాతం వృద్ధి నమోదై రూ.15.91 లక్షల కోట్ల నుంచి రూ.17.62 లక్షల కోట్లకు పెరిగిందని తెలిపారు. వ్యక్తి పరి ఆదాయం రూ.2.66 లక్షల నుంచి రూ.2.95 లక్షలకు పెరగడం రాష్ట్ర ఆర్థిక పురోగతికి నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారం, బీజేపీ అండదండలతో రాష్ట్రం గాడిలో పడుతోందన్నారు. యువనేత నారా లోకేష్ కృషితో పెట్టుబడుల ఆకర్షణలో గణనీయమైన పురోగతి సాధిస్తున్నామని చెప్పారు. రాజధాని అమరావతిలో సీఆర్డీఏ ఆధ్వర్యంలో 97 పనులకు రూ.57,868 కోట్ల ప్రణాళిక రూపొందించారని వివరించారు. 2025 గ్లోబల్ పార్టనర్‌షిప్ సమావేశాల్లో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు కుదిరి, సుమారు 16.13 లక్షల మందికి ఉపాధి అవకాశాలు సృష్టించే దిశగా అడుగులు పడుతున్నాయని పేర్కొన్నారు. దావో స్‌లో మైనస్ ఉష్ణోగ్రతల మధ్య కూడా సీఎం చంద్రబాబు నాయుడు నిరంతర కృషి చేశారని, మంత్రి నారా లోకేష్ 47 కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరిపారని తెలిపారు. గత పాల నలో అదుపు తప్పిన రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి దిశగా నడిపిం చేందుకు కృషి చేస్తున్న ప్రభుత్వానికి, నాయకత్వానికి అభినం దనలు తెలుపుతున్నానని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పేర్కొన్నారు.

# ఇది ప్రజల ఆకాంక్షల బడ్జెట్

**- కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అద్భుతంగా ఉంది**

**- అభివృద్ధి, సంక్షేమంతో పాటు అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రాధాన్యత**



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ అన్ని వర్గాల ఆకాంక్షలను ప్రతిబింబిస్తోందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర పునః నిర్మాణం దిశగా రూ.3.32 లక్షల కోట్లతో అభివృద్ధి, సంక్షేమమే ఎజెండాగా బడ్జెట్ కేటాయింపులు కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. విద్యా శాఖకు 32 వేల కోట్లు, పంచాయతీ రాజ్ శాఖకు 23 వేల కోట్లు కేటాయించడం సంతోషంగా ఉందన్నారు. ఇక రోడ్లు, పోర్టులు, విద్యుత్ రంగాలకు భారీ కేటాయింపులు చేశారన్నారు. వ్యవసాయంపై ప్రధానంగా ఆధారపడిన నెల్లూరు జిల్లాలో లక్షలాదిమంది రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రాజధాని అమరావతి, పోలవరానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి మధ్య సమతుల్యత సాధించడం ఒక కళ అయితే... ఈ బడ్జెట్ ఆ కళను అత్యున్నత స్థాయిలో ఆవిష్కరించిందన్నారు. గ్రామీణ ప్రగతి నుంచి పట్టణ ప్రణాళిక వరకు, వ్యవసాయం నుంచి పారిశ్రామిక విస్తరణ వరకు, విద్య నుంచి వైద్యం వరకు ప్రతి రంగంలో సమగ్ర దృష్టితో రూపొందిన ప్రజాహిత పద్దు అని, అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా కేటాయింపులు చేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమైందని కొనియాడారు.

# కేసీఆర్, కేటీఆర్‌లను సీఎం రేవంత్ ఎందుకు కాపాడుతున్నారో అర్థమైంది : ఎంపీ అర్వింద్




**నిజామాబాద్, (రాజధాని వార్తలు):** నిజామాబాద్ నగర మేయర్ పీఠం కాంగ్రెస్ పార్టీ చేజిక్కించుకోవడంతో స్థానిక ఎంపీ, బీజేపీ సీనియర్ నేత ధర్మపురి అర్వింద్ సోమవారం స్పందించారు. మూడు ఓట్ల తేడాతో మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను కాంగ్రెస్ పార్టీ గెల్చుకుందన్నారు. బీజేపీని ఓడించేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు ఒకటయ్యాయని మండిపడ్డారు కాళేశ్వరం, ఈ కార్ రేసింగ్ తదితర కేసుల్లో బీఆర్ఎస్ పార్టీ అధినేతలు కేసీఆర్, కేటీఆర్‌లను సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు కాపాడుతున్నారో ఈ రోజు అర్థమైందమన్నారు. ఇందూరులో బీజేపీని ఓడించడానికి అనైతిక పొత్తుకు శ్రీకారం చుట్టారంటూ వారిపై నిజామాబాద్ ఎంపీ అర్వింద్ నిప్పులు చెరిగారు. బీజేపీ ఓటమిలో కాంగ్రెస్ రంగు పూసుకుని తిరిగే పోలీసుల హస్తం కూడా ఉందని ఈ సందర్భంగా ఆరోపించారు. ఈ ఐదేళ్ల పదవి పూర్తయ్యేలోపు ఈ ఫలితాన్ని రివర్స్ చేసి చూపిస్తామని ఆయన శపథం చేశారు. అయితే ఈ మున్సిపల్ ఎన్నికల్లో నైతిక విజయం తమదేనని ప్రకటించారు. ఈ టర్మ్ అయ్యేలోపు కార్పొరేషన్‌ను బీజేపీ కైవసం చేసుకుంటుందని ఎంపీ అర్వింద్ స్పష్టం చేశారు.

**అసలు ఏం జరిగిందంటే..?**

ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో నిజామాబాద్ నగర పాలక సంస్థలో బీజేపీ 28 సీట్లు కైవసం చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ 17, ఎంఐఎం 14, బీఆర్ఎస్ పార్టీ 1 గెలుచుకున్నాయి. నగర మేయర్ పీఠం దక్కాలంటే.. మ్యాజిక్ ఫిగర్ 31 రావాల్సి ఉంటుంది. అంటే.. మ్యాజిక్ ఫిగర్‌కు మూడు అడుగుల దూరంలో బీజేపీ నిలిచిపోయింది. అలాంటి వేళ అధికార కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. ఎంఐఎంను తమ దారికి తెచ్చుకున్నారు. అలాగే బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఒక అభ్యర్థి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. దాంతో నిజామాబాద్ మేయర్ పీఠం కాంగ్రెస్ పార్టీ ఖాతాలో పడింది. దాంతో నగర మేయర్‌గా ఉమారాణి పేరును ఖరారు చేశారు.

# "కాకాణితో పోలీసులు దాగుడు మూతలు"







**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు సాయిరాం నగర్‌లోని తమ నివాసంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడిన మాజీ మంత్రి వర్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి. కాకాణి కోవూరు పోలీస్ స్టేషన్‌కి వెళుతున్నాడని తెలిసి భారీ సంఖ్యలో చేరుకున్న వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కాకాణి నివాసానికి మరో సారి నోటీసులతో వచ్చిన కోవూరు పోలీస్‌లు.విచారణకు ఇప్పుడు అవసరం లేదని,ఫిబ్రవరి 19 తేది మేమే మీ నివాసంకి వచ్చి వివరాలు తెలుసుకుంటామని నోటీసులు అందజేసిన పోలీసులు. నాపై అక్రమ కేసు నమోదు చేసి ఈ రోజు (14 తేది) విచారణకి రావాలని, ఈ నెల 10వ తేది రాత్రి 9.30 సమయంలో హడావిడిగా వచ్చి ఎందుకు నోటీసులు ఇచ్చారో, ఇప్పుడు ఎందుకు రావాల్సిన అవసరం లేదంటున్నారో, చెప్పాలని పోలీస్‌లను ప్రశ్నించిన గోవర్ధన్. ఏమి నేరం చేస్తే పోలీస్‌లు ఇంత అత్యుత్సాహం చూపిస్తున్నారో అర్థం కావడం లేదని , పోలీసు వ్యవస్థ ,వ్యవహారం చూస్తుంటే పిల్ల చేష్టలులాగా ఉందని ఘాటుగా వ్యాఖ్యానించిన కాకాణి. మైనర్ బాలిక కుటుంబాన్ని, కోవూరు శాసన సభ్యురాలు, వక్ఫ్ బోర్డు ఛైర్మెన్, ఇతర మైనారిటీ నాయకులు పరామర్శించి, ఏ రకమైన వ్యాఖ్యలు చేశారో, నేను కూడా అదే వ్యాఖ్యలు చేశానని, మరి నా ఒక్కడికే ఎందుకు నోటీసులు ఇచ్చి విచారణకు రమ్మంటున్నారు. నాతో పాటు నా కుమార్తె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పూజితమ్మకు సైతం పోలీసులు నోటీసులు ఇవ్వడాన్ని ఎలా చూడాలో ప్రజలే అర్థం చేసుకోవాలి. ఇది కూటమి ప్రభుత్వం కుట్ర, ప్రశ్నించే నా మీద, నా కుటుంబ సభ్యుల మీద, అనేక అక్రమ కేసులు పెట్టి, ప్రశ్నించే తత్వాన్ని అణచివేయాలని చూస్తున్నారు. మీరు ఎన్ని అక్రమ కేసులు బనాయించి నన్ను ఇబ్బంది పెట్టాలని చూసినా, కూటమి నాయకులు చేస్తున్న అవినీతి,అక్రమాలు, దాడులు, దౌర్జన్యాలపై నేను ప్రశ్నిస్తూనే ఉంటా. రాష్ట్రంలో పోలీసు యంత్రాంగం పూర్తిగా ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తూ, కూటమి నాయకుల కనుసన్నల్లో పనిచేస్తుంది. పోలీసులు నేరం చేసిన వారిపై చర్యలు తీసుకోండి తప్పు లేదు..కూటమి నాయకుల కళ్ళల్లో ఆనందం కోసం, మాపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తే, ఆ పర్యావసారాలు రేపు అనుభవించాల్సిందే. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలు గాలికి వదిలేసి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు గురి చేయడమే పనిగా పెట్టుకుంది. కోవూరు, గుమ్మలదిబ్బలో మైనర్ బాలిక మృతి సమాజాన్ని కలిచివేసింది. మైనర్ బాలిక మృతి అనంతరం వారి కుటుంబానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచి పరామర్శించేందుకు వెళితే టిడిపి శ్రేణులు ఒకేచోట చేరి ఘర్షణ వాతావరణం సృష్టించారు. బాలిక ఇంటి వద్దకు వస్తే టిడిపీ వారు దాడి చేసే పరిస్థితి వుంటుంది అని పోలీస్‌లు హెచ్చరించారు. తెలుగుదేశం ఆగడాలని చూసి వెనకడుగు వేయకుండా, ధైర్యంగా మా నాయకులు కార్యకర్తలతో కలిసి మృతి చెందిన బాలిక కుటుంబం నివాసానికి వెళ్ళాం. మైనర్ బాలికతో బలవంతంగా విష ద్రావణం తాగించారని ఎఫ్ఐఆర్‌లోనే నమోదు చేసి ఉంది. కోవూరు, నెల్లూరు ప్రభుత్వ హాస్పిటల్‌లో తన బిడ్డకు సరైన వైద్యం అందలేదని బాలిక తండ్రే స్పష్టంగా తెలిపాడు. మేము బాలిక కుటుంబాన్ని పరామర్శించి వారి నివాసానికి దూరంగా వచ్చి గంజాయి మత్తులో అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు అని మాట్లాడాం.. టిడిపీ స్థానిక ఎమ్మెల్యే, వక్ఫ్ బోర్డు ఛైర్మన్ కూడా అదే రకమైన వ్యాఖ్యలే చేశారు,పోలీస్ లు వారికి ఎందుకు నోటీసులు ఇచ్చి విచారణకు పిలవడం లేదు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. బాలిక మృతిపై ప్రభుత్వ వైఫల్యాన్ని మేము ప్రశ్నించాము,రాష్ట్రంలో గంజాయి యధేశ్చగా సరఫరా అవ్వడం వాస్తవం కాదా? రాష్ట్రంలో మహిళలకు అసలు రక్షణ ఉందా, చంద్రబాబు అధికారంలోకి వచ్చిన నెల రోజుల లోపలనే గంజాయి లేకుండా నిర్మూలిస్తానని స్టేట్మెంట్లు ఇచ్చాడు. కూటమి ప్రభుత్వం వచ్చి 19 నెలలు అవుతున్నా గంజాయిని నిర్మూలించలేకపోతున్నారు. మారుమూల గ్రామాలల్లో కూడా విచ్చలవిడిగా గంజాయి దొరుకుతుంది. ఫోక్సో చట్టంపై మాకు అవగాహన వుంది. మృతి చెందిన బాలిక పేరు, ఇతర వివరాలు నేను ఎక్కడా ప్రస్తావించలేదు. నాపై అక్రమ కేసు మోపి 14న విచారణకు రావాలి అని కోరారు. తీరా ఈ రోజు విచారణకు బయలుదేరి వెళ్తుంటే మళ్ళీ రావద్దు అని నోటీస్ ఇచ్చారు. జిల్లా పోలీస్‌లు మీ ఇష్టం వచ్చినట్లు విచారణ కు రావాలని నోటీసులు ఇచ్చి, మళ్ళీ ఇప్పుడు కాదు, మేమే వచ్చి వివరాలు తీసుకుంటామని చెప్పడం బాధాకరం. కాకాణి పూజితమ్మకు కూడా ఇదే సంఘటనలో వివరణ కోరుతూ వాట్సప్ ద్వారా నోటీసులు పంపించారు. పూజితమ్మ చేసిన తప్పు ఏమిటో తెలియడం లేదు, సామాజిక మాధ్యమాలలో వచ్చిన కథనాలను చూసి, విశ్లేషించి గంజాయి వల్లనే మైనర్ బాలిక పై అఘాయిత్యం జరిగిందని (ట్విట్టర్) వేదికగా, వీడియో పోస్ట్ చేసింది. మీడియా సమావేశంలో మాట్లాడింది అది తప్పు అన్నట్లు పోలీసులు నోటీసులు జారీ చేశారు. పూజితమ్మ ప్రశ్నించినట్లు తిరుమల లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని చంద్రబాబు నాయుడు అసత్యపు మాటలు మాట్లాడాడు, పోలీసులు అయనకి నోటీసులు ఇచ్చి విచారణకు పిలవగలరా. సిబిఐ, సిట్ నివేదికలో జంతువుల కొవ్వు, పంది కొవ్వు కలవలేదని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వానికి ఒకటే చెబుతున్నాం.. అక్రమ కేసులకు బయపడే పరిస్థితి లేదు. మీరు ఎన్ని అక్రమ కేసులు మోపినా ప్రభుత్వ వైఫల్యాలను, పోలీసులు అనుసరిస్తున్న తీరును ప్రశ్నిస్తూనే ఉంటాం. దమ్ముంటే శ్రీవారి లడ్డుపై అసత్య ఆరోపణలు చేసిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌పై పోలీస్‌లు కేసు నమోదు చేసి విచారణకు పిలవాలి. పోలీసులు ఏకపక్ష ధోరణి విడనాడి అక్రమాలు, అన్యాయాలు, దాడులు, దౌర్జన్యాలు, దోపిడీలు, చేస్తున్న వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలి తప్ప, కూటమి నాయకులు చేస్తున్న తప్పులను ప్రశ్నిస్తున్న మాపై కాదు. మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి మాకు పోరాడే స్ఫూర్తిని ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేసినా, చివరి రక్తపు బొట్టు వరకు పోరాడి జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుంటాం, అప్పటి వరకు ప్రజలకు అండగా నిలిచి మా పోరాటాలు కొనసాగిస్తాం. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఏ ఒక్క నాయకుడికి, కార్యకర్తకు ఇబ్బంది కలిగినా, అందరం ఏకమై, అండగా నిలిచి ఆదుకుంటాం. ఈరోజు నాకు అండగా నిలిచి,జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పాటు నా కుటుంబ సభ్యులు లాంటి సర్వేపల్లి నియోజకవర్గం ప్రజలకు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ధన్యవాదాలు తెలుపుతున్నా.

# పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాం : జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

## - బోగోలు తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్



**బోగోలు, (రాజధాని వార్తలు):** జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. శనివారం ఉదయం బోగోలు తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. బోగోలు తహసిల్దార్ కార్యాలయంలో భూముల రీసర్వే పురోగతి, మూడు నెలల క్రితం రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ అధికారులకు అధికారాలను బదలాయిస్తూ జారీ చేసిన ఉత్తర్వులపై జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో అనేక పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని, ఇందుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. పరిశ్రమలు ఏర్పాటుతో అభివృద్ధితోపాటు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయి అన్న కలెక్టర్, ఈ దిశగా ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళుతున్నట్టు చెప్పారు. పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వస్తున్న పారిశ్రామికవేత్తలకు పూర్తి సహాయ సహకారాలు ప్రభుత్వం తరపున అందిస్తున్నట్లు చెప్పారు. ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన తాజా ఉత్తర్వులపై రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన పెంపొందించుకుని, ప్రజల రెవెన్యూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. మండలంలో భూముల రీసర్వే ప్రక్రియను మరింత వేగవంతం చేసి, పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. మండలంలోని బిట్రగుంట రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే పరిధిలో సుమారు 500 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నదని, రైల్వే అధికారులతో చర్చించి ఆ భూమిని భవిష్యత్తులో పారిశ్రామిక అవసరాలకు వినియోగించే దిశగా చర్యలు చేపట్టే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. మండలంలో పరిశ్రమల స్థాపనకు అందుబాటులో ఉన్న భూముల వివరాలు, అవకాశాలపై తహసిల్దార్‌తో చర్చించినట్లు వెల్లడించారు. అక్రమ రేషన్ బియ్యం రవాణా, అక్రమ మైనింగ్ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించామని, వీటిని పూర్తిగా కట్టడి చేయడానికి జిల్లా ఎస్పీతో కూడా చర్చలు జరిపినట్లు తెలిపారు. తొలుత మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కలెక్టర్ నివాళులర్పించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి సహా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కార్ పార్కింగ్‌లో శవమై కనిపించిన వాచ్‌మన్

**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** హైదరాబాద్‌లోని చైతన్యపురిలో అనుమానాస్పద మృతి కలకలం రేపింది. ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఓ భవనంలో వాచ్‌మన్ శవమై కనిపించాడు. కార్ పార్కింగ్ లిఫ్ట్ రాడ్స్‌కు ఉరి బిగించిన స్థితిలో వాచ్‌మన్ మృతదేహం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. చామల ముత్తయ్య గత కొన్నేళ్లుగా ఓ వ్యక్తి దగ్గర పని చేస్తున్నాడు. ముత్తయ్య యజమాని చైతన్యపురిలో భవనం నిర్మిస్తున్నాడు. ఆ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది. ఇలాంటి సమయంలో ముత్తయ్య అనుమానాస్పద స్థితిలో భనవంలో శవమై కనిపించాడు. కార్ పార్కింగ్ లిఫ్ట్ రాడ్స్‌కు ఉరిబిగించిన స్థితిలో అతడి మృతదేహం లభ్యమైంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ముత్తయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ముత్తయ్యది ఆత్మహత్య కాదని, హత్యేనని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. తమకు న్యాయం చేయాలని, యజమానిపై



విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు. కుటుంబసభ్యుల ఆందోళన నేపథ్యంలో స్థానికంగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధిని ప్రతిబింబించే బడ్జెట్

## - రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయనగరం, (రాజధాని వార్తలు):** రాష్ట్ర బడ్జెట్‌లో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లులా రూ. 3.32 లక్షల కోట్ల బడ్జెట్‌లో అభివృద్ధి మరియు సంక్షేమం సమతుల్యంగా ప్రతిబింబించాయని, 10 జిల్లాల విశాఖ ఆర్థిక మండలి కోసం 28 వేల కోట్లు కోట్లు కేటాయించటం వెనుకబడిన ఉత్తరాంధ్ర సమగ్రభివృద్ధికిదోహదం చేస్తుందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఈ శాసనసభలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్‌పై స్పందించిన మంత్రి ఈ బడ్జెట్ స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన దిశగా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తూ, వికసిత్ భారత్‌లో భాగస్వామ్య స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని తెలి పారు. రాష్ట్రంలోని ఉత్తరాంధ్ర, రాయలసీమ మరియు కోస్తా ఆంధ్ర ప్రాంతాల జల వనరుల ప్రాజెక్టులు మరియు పారిశ్రామిక మరియు హార్టికల్చర్ రంగాల్లో అభివృద్ధి సాధించే దిక్సూచిగా ఈ బడ్జెట్ ఉందని తెలిపారు. గరిష్ట ఆస్తుల కల్పన ద్వారా గ్రామీణ అభివృద్ధి కోసం వివిజీ–రామ్ జీ కింద రాష్ట్ర వాటా కేటాయిం పులు జరిగాయని చెప్పారు. విద్య, వైద్య, వ్యవసాయం, సాంకేతిక రంగాల అభివృద్ధి మరియు సామాజిక సంక్షేమానికి ప్రాధాన్య తనిస్తూ స్వర్ణాంధ్రను సాధించే బడ్జెట్ అని తెలియజేశారు. వివిజీ–రామ్ జీ పథకానికి రూ. 8,365 వేల కోట్లతో గ్రామీణ ఆస్తుల కల్పనకు అవకాశం కలుగుతుందని చెప్పారు. నీటి పారుదల రంగంలో పోలవరం, వంశధార, తారకరామ తీర్థ సాగర్ ప్రాజెక్ట్‌ల ప్రాధాన్యతను తెలపడం చూస్తే ఉత్తరాంధ్ర ప్రాంతంపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని అన్నారు. ఎన్నికల హామీల అమలు "తల్లికి వందనం" పథకం కింద ప్రతి విద్యార్థి తల్లికి 15,000 అందించేందుకు 9,668 కోట్లు కేటాయింపులు జరిగాయని, అన్నదాత సుఖీభవ" కింద రైతులకు కేంద్రం ఇచ్చే 6,000 కలుపుకొని ?20,000 పెట్టుబడి సహాయం కోసం రూ. 6,600 కోట్లు కేటాయించటం శుభపరిణామమని తెలి పారు. పెన్షన్ల కోసం 27,719కోట్లు, లక్ష మంది మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడానికి ఉద్దేశించిన ప్రత్యేక ప్రణాళిక మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఎంఎస్ ఎంఈల వృద్ధిని ఆకాంక్షిస్తూ 175 నియోజకవర్గాలలో 175 పార్కుల నిర్మాణానికి తగిన కార్యాచరణతో ముందుకు వెళతామని చెప్పటం శుభపరిణామని అన్నారు. రెవిన్యూ వ్యయం రూ. 2,56,143 కోట్లు, మూలధన వ్యయం రూ. 53,915 కోట్లు, రెవిన్యూ లోటు రూ. 22,002 కోట్లు, ద్రవ్యలోటు రూ. 75,868 కోట్లు (20025 – 26 సవరించిన అంచనా 80 వేల కోట్లు), జీఎస్డీపీ లో రెవిన్యూ లోటు 1.88% (20025 – 26 సవరించిన అంచనా 3.79%), జీఎస్డీపీలో ద్రవ్యలోటు: 3.84 % (20025 – 26 సవరించిన అంచనా 5.1%) ఆర్థిక క్రమశిక్షణ దిశగా సాగుతున్న ప్రయాణాన్ని తెలియజేస్తుందన్నారు. 18,700 కోట్ల రూపాయలు మాచింగ్ గ్రాంట్ పెట్టడం ద్వారా 83 కేంద్ర ప్రాయోజిత పథకాలను సమర్థవంతంగా వినియోగించుకోవడం కోసం చేస్తున్న ప్రయత్నాలను తెలియజేస్తుందన్నారు. ఈ బడ్జెట్ ను పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచే బడ్జెట్‌గా అభివర్ణించిన మంత్రి వ్యవసాయ బడ్జెట్‌లో ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్య తను తెలియజేస్తుందని తెలిపారు. మొత్తంగా ఈ బడ్జెట్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతను ప్రతిబిం బిస్తుందని మంత్రి శ్రీనివాస్ తెలియజేశారు.

# శేషగిరి పట్నాయక్‌కు ఘన సన్మానం



**విజయనగరం, (రాజధాని వార్తలు):** విజయనగరంకు చెందిన కథా రచయిత శేషగిరి పట్నాయక్‌కు హైదరాబాద్‌లో ఘనంగా సత్కరించారు. ఎమ్మెస్సార్ వారి కథల పోటీలో శేషగిరి పట్నాయక్ రచించిన 'అమ్మ కోరిక' అనే కథ స్థానం పొందింది. ఈ నేపథ్యంలో మలిశెట్టి సీతారాం సాహిత్య సంస్థ శేషగిరి పట్నాయక్‌కు ను సత్కరించింది. 16 కథలతో 'కథా ప్రపంచం –2025' అనే పేరుతో ప్రచురించిన కథల సంపుటిలో 'అమ్మ కోరిక' అనే ఈ కథ కూడా స్థానం పొందింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయితలు శరత్ చంద్ర, విహారి, తులసి బాలకృష్ణ, జొన్నవిత్తుల శ్రీరామ చంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## సమరీతిలో లేని ఇచ్చిపుచ్చుకోవడాలు!

అమెరికా, భారత్‌ల మధ్య వాణిజ్య చర్చలు ఎట్టకేలకు ఒక కొలిక్కి వచ్చాయి. ఉభయ దేశాల ప్రభుత్వాలు 2026 ఫిబ్రవరి 6న ఒక సంయుక్త ప్రకటన జారీ చేశాయి. 'అది ఏమిటి?'. ఇది ఆ సంయుక్త ప్రకటనకు యోగ్యమైన ప్రశ్న. ఆ సంయుక్త ప్రకటన అంతులేని ఊహాగానాలను పురిగొల్పింది. దానిపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. భారత ప్రభుత్వం వాణిజ్య ఒప్పందం వివరాలను విపులంగా వెల్లడించకపోవడం వల్ల ఆ అనుమానాలు పెరిగాయేగానీ తొలగిపోలేదు, తగ్గలేదు. ఉభయ దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం ఎలా ఉండాలనే విషయాన్ని ప్రభావదాయకంగా నిర్ణయించిందీ, నిర్దేశించిందీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అన్నది నిరాకరించలేని వాస్తవం. కనుక ఆ సంయుక్త ప్రకటనలోని అంశాలు అమెరికాకు ఆందోళన కలిగించకపోవచ్చు గానీ భారత్‌కు తప్పకుండా కలవరం కలిగిస్తున్నాయి. ఉభయ దేశాల మధ్య వాణిజ్య చర్చలలో పాల్గొన్న భారత్ ప్రతినిధులు గత ఏడాది తాము అమెరికాతో ఒక ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే విషయమై సంప్రదింపులు జరుపుతున్నామని పదే పదే ప్రకటించారు. సమీప భవిష్యత్తులోనే అమెరికాతో ఒక ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదరనున్నదని భారత వాణిజ్య మంత్రి స్వయంగా అనేక మార్లు చెప్పారు. 2025 సంవత్సరాంతంలోగానే ఇండో-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం తప్పక ఖరారు అవుతుందని కూడా ఆయన ప్రకటించారు. తీరా కొద్దిరోజుల క్రితం సంయుక్త ప్రకటన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కాదు. అది ఒక మధ్యంతర ఒప్పందం కూడా కాదు; అది ఒక మధ్యంతర ఒప్పందానికి ఒక చట్రం మాత్రమే. కొండను తవ్వి ఎలుకను పట్టుకున్నాం సుమా! సంయుక్త ప్రకటన జారీ అయిన తరువాత అమెరికా -భారత్ వాణిజ్య ఒప్పందం పరస్పర ప్రయోజనకరమని ఇరు పక్షాలూ ప్రకటించాయి. ఈ వాదన పాఠకుని ఇంగితాన్ని అవమానపరచడమే. సంయుక్త ప్రకటనను పైపైన పరిశీలించినా సదరు ఒప్పందం పరస్పర ప్రయోజనాల ప్రాతిపదికన లేనే లేదని స్పష్టమవుతుంది. ఇప్పుడు ఆ సంయుక్త ప్రకటనను నిశితంగా చూద్దాం: అమెరికా పారిశ్రామిక సరుకులు, ఆహార, వ్యవసాయ ఉత్పత్తులలో చాలా వాటిపై భారత్ సుంకాలను పూర్తిగా తొలగిస్తుంది లేదా గణనీయంగా తగ్గిస్తుంది. ఇందుకు అనుగుణంగా భారత్ ఎగుమతులపై విధించే సుంకాలను అమెరికా (2025 ఏప్రిల్ 2న విధించిన 25 శాతం నుంచి) 18 శాతానికి తగ్గిస్తుంది. జౌళి ఉత్పత్తులు, వస్త్రోత్పత్తులు, చర్మ ఉత్పత్తులు, పాదరక్షలు, ప్లాస్టిక్స్, రబ్బర్, సేంద్రియ రసాయనాలు, గృహాలంకరణ సామగ్రి, చేతి వృత్తుల ఉత్పత్తులు, నిర్దిష్ట యంత్రాలు మొదలైన భారతీయ సరుకులపై అమెరికా సుంకాలు 18 శాతానికి తగ్గనున్నాయి. మధ్యంతర ఒప్పందాన్ని విజయవంతంగా అమలుపరచిన తరువాత జెనరిక్ ఫార్మాస్యూటికల్స్, ముత్యాలు, వజ్రాలు, విమానాల విడిభాగాలు మొదలైన వాటిపై సుంకాలను అమెరికా తొలగిస్తుంది. భారత్ సుంకాలు పూర్తిగా తొలగించవలసి ఉండగా అమెరికా 18 శాతం సుంకాలు విధిస్తుంది- ఇందులో సుంకాలు పరస్పర ప్రయోజనకరంగా ఉండేందుకు దోహదం చేసేది ఏమైనా ఉన్నదా?! అమెరికా వైద్య పరికరాల వాణిజ్యంలోను, అమెరికా ఐసీటీ సరుకుల విషయంలో పరిమితులతో కూడిన లైసెన్సింగ్ విధానం రద్దు చేసేందుకు సుదీర్ఘ కాలంగా ఉన్న అవరోధాలను తొలగించేందుకు భారత్ అంగీకరించింది. అమెరికా ఆహార, వ్యవసాయోత్పత్తుల ఎగుమతులపై సుంకాలేతర అవరోధాలను తొలగించేందుకు కూడా భారత్ అంగీకరించింది. అయితే ఇందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవల్సిన బాధ్యత అమెరికాకు లేదు. సుంకాలేతర అవరోధాలను తొలగించడం భారత్ తప్పనిసరి బాధ్యత కాగా అటువంటి బాధ్యత అమెరికాకు లేదు! ఇది ఎలా పరస్పర ప్రయోజనానికి తోడ్పడుతుంది?; రాబోయే అయిదు సంవత్సరాలలో భారత్ 500 బిలియన్ డాలర్ల విలువైన అమెరికా ఇంధన ఉత్పత్తులు, విమానాలు, విమాన విడిభాగాలు, విలువైన లోహాలు, టెక్నాలజీ ఉత్పత్తులు, కోకింగ్ కోల్ (ఉక్కు తయారీలో ఉపయోగించే బొగ్గు)ను కొనుగోలు చేస్తుంది. గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్లు, డేటా సెంటర్స్‌లో ఉపయోగించే ఇతర ఉపకరణాలు మొదలైన టెక్నాలజీ ఉత్పత్తుల వాణిజ్యాన్ని ఉభయ దేశాలు గణనీయంగా పెంపొందించుకున్నాయి. ప్రస్తావిత సరుకులు అన్నీ అమెరికా ఎగుమతులే కానీ, అమెరికా కొనదలుచుకున్న భారత్ ఉత్పత్తులు కావు. ఇటువంటి ఏకపక్ష వాణిజ్యం పరస్పర లబ్ధినిస్తుందా? సంయుక్త ప్రకటనతో పాటు జారీ చేసిన ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో భారత్ చేపట్టనున్న 'ప్రధాన చర్యల' గురించి అమెరికా అధ్యక్షుడు ప్రస్తావించారు. రష్యా నుంచి చమురు ప్రత్యక్ష, పరోక్ష కొనుగోళ్లను నిలిపివేసేందుకు, అమెరికా ఇంధన ఉత్పత్తుల కొనుగోళ్లకు, అమెరికాతో మధ్యంతర ఒప్పంద చట్రాన్ని రక్షణ రంగంలో సహకారానికి కూడా విస్తరింపజేసేందుకు భారత్ కట్టుబడి ఉన్నది. ఈ కారణంగా 2025 ఆగస్టు 6న భారత్ తనపై విధించిన 25శాతం అదనపు సుంకాన్ని ఉపసంహరించుకునేందుకు అమెరికా అధ్యక్షుడు నిర్ణయం తీసుకున్నారు. మూడు కీలక అంశాలలో భారత్ నుంచి హామీ పొంది, అందుకు ప్రత్యుపకారంగా అమెరికా ఎటువంటి సానుకూల నిర్ణయాలు తీసుకోపోవడం పరస్పర ప్రయోజనకర సూత్రానికి అనుగుణంగా ఉన్నదా? రష్యా నుంచి చమురు ప్రత్యక్ష లేదా పరోక్ష కొనుగోలును భారత్ పునఃప్రారంభిస్తే భారతీయ సరుకులపై 25శాతం దండనాత్మక సుంకం విధింపుతో సహా అదనపు కఠిన చర్యలు చేపట్టే విషయాన్ని అమెరికా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుంది: ఇది బెదిరింపు కాదా? 2026 ఫిబ్రవరి 6న ఉభయదేశాలు అంగీకరించిన వాణిజ్య ఒప్పందం రష్యా చమురు అనే నిర్దిష్ట అంశంపై ఆధారపడి ఉన్నది.

# జర్నలిస్టుల అపరిష్కృత సమస్యల పరిష్కారానికే ఛలో విజయవాడ

**- ఉచిత విద్య, వైద్యం, పెన్షన్ సదుపాయాలు కల్పించాల్సిందే**

**- అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించండి**





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు సంబంధించిన అపరిష్కృత సమస్యలు పరిష్కారం కోసమే చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి జి.ఆంజనేయులు తెలిపారు. శనివారం డాబాగార్డెన్స్ వైజాగ్ జర్నలిస్ట్ ఫోరమ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన పాత్రికేయులు సమావేశంలో ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న జర్నలిస్టుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదన్నారు. గత రెండు ప్రభుత్వాల హయాంలో కూడా ఇళ్ల స్థలాలు ఇళ్ల కోసం దరఖాస్తులు స్వీకరించినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. అలాగే జర్నలిస్టులు పిల్లలకు ఉచిత విద్యను అందించాలని జర్నలిస్టులకు ఉచిత వైద్యము అందించాలని కోరుతున్నామన్నారు. ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు పెద్ద ఎత్తున భూములు రాయితీలు ఇస్తున్నందున తద్వారా జర్నలిస్టులకు వారి నుంచి విద్య వైద్యం విషయాల్లో సహాయం చేయాలి అన్నారు. ఇతర రాష్ట్రాల్లో పెన్షన్ పథకం అమలవుతున్న ఆంధ్రప్రదేశ్లో అమలకు నోచుకోలేదన్నారు. ఇప్పటికే కొన్ని సందర్భాల్లో ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి తదితర మంత్రులకు జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రాలు అందజేశామన్నారు. చాలావరకు సుదీర్ఘకాలం నుంచి పరిష్కారం కావాల్సి ఉందన్నారు. అందువల్ల మార్చి తొలి వారంలో చలో విజయవాడ కార్యక్రమాన్ని భారీగా నిర్వహించి అనంతరం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సభ నిర్వహిస్తామన్నారు. ఈ సభకు సమాచార పౌర సంబంధాల కార్మిక శాఖ మంత్రులను ఆహ్వానించడం జరుగుతుంది అన్నారు. చలో విజయవాడ కార్యక్రమానికి అద్భుతమైన స్పందన లభిస్తుందని అందులో భాగంగా ఉత్తరాంధ్రలో సన్నాహక సమావేశాలు నిర్వహించడం పూర్తి చేసామన్నారు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి (ఎన్ఏజే) ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు విశాఖ జిల్లా అధ్యక్షులు పి నారాయణలు మాట్లాడుతూ శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం, అల్లూరి, అనకాపల్లి విశాఖ జిల్లాల్లో నిర్వహించిన సమావేశాలు పూర్తిగా విజయవంతమైనట్లు చెప్పారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమే తమ యూనియన్ ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఇటీవల విశాఖ జిల్లాలో నిర్వహించిన ఫెడరేషన్ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన లభించింది అన్నారు. అనంతరం ఆంజనేయులు గంట్ల శ్రీనుబాబు లను ఘనంగా సత్కరించారు

సమావేశంలో విశాఖ జిల్లా కార్యదర్శి జి. శ్రీనివాస్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఏ. సాంబశివరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి. రవికుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ఈశ్వరరావు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు వెంకటేష్, కార్యదర్శి ఖాదర్, ఏపీబీజేఏ అధ్యక్షులు భాషా, విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు ఇ. ఈశ్వరరావు, కార్యదర్శి కె. మదన్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్, కార్యదర్శి శ్రీనివాస్‌తో పాటు పెద్ద ఎత్తున కార్యవర్గ సభ్యులు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# దక్షిణ నియోజకవర్గం అధునాతన అభివృద్ధికి సహకరించాలి

**- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరిన దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** దక్షిణ నియోజక వర్గాన్ని అధునాతన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విశాఖ దక్షిణ ఎమ్మెల్యే సీహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్ కోరారు. శనివారం ముఖ్య మంత్రిని కలిసి నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం, ప్రజల జీవన స్థితిగతుల గురించి చర్చించారు. విశాఖలోనే తొలి సిటీగా పాత నగరం పేరుగాంచిందని అయితే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి పనులు సాగుతున్నాయని తెలియజేశారు. నియోజకవర్గంలో కాలుష్యం ఇతర అంశాలపై చర్చించారు. ఎంతోమంది కుటుంబాలు దక్షిణ నియోజకవర్గం దశాబ్దాలుగా జీవనం సాగిస్తున్నాయని వారికి మరింత పురోగతి సాధించేలా సహకరించాల్సిన అవసరం ఉందని కోరారు. ఇటీవల కాలంలో 39 వార్డు జనసేన అధ్యక్షులు మైలపల్లి చిన్న కుమారుని జితేంద్రకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద 8 లక్షలు మంజూరు చేయగా, మరల ఎమ్మెల్యే స్వయంగా కలసి నాలుగు లక్షలు మంజూరు చేయించడం జరిగిందని, అయితే వైద్య సహాయానికి మరింత తోడ్పాటు అవసరం అవుతుందని వైద్యులు చెప్పారని ముఖ్యమంత్రి తెలియజేశారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందించి తక్షణమే సీఎం సహాయనిది ద్వారా అందజేస్తున్నట్లు చెప్పారు అన్నారు. దీంతో ఆ కుటుంబానికి దాదాపు పన్నెండు లక్షలు సీఎం సహాయనిది ద్వారా అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పలు విషయాలపై వినతి పత్రం అందజేయగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని ఆయన తెలియజేశారు.

# దేశం కోసం పాటుపడే యువత రావాలి : వైద్య శిబిరంలో డిసిసిబి ఛైర్మన్

**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** దేశం కోసం పాటుపడే విధంగా నేటి యువత తయారు కావాలని కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) పిలుపునిచ్చారు. శనివారం పెద్దాపురం మండలం చంద్ర మాంపల్లి గ్రామంలో చంద్రమాంపల్లి యువత పులప గంగాధర్, మిత్రమండలి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 14 బ్లాక్ డే ప్రకటించిన సందర్భంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తుమ్మల బాబు ప్రారంభించారు. ముందుగా పుల్వామా ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వీర జవాన్లకు పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం మెడికల్ క్యాంపును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశం కోసం, మన దేశ ప్రజల కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్ల సేవలు ఎన్నటికీ మర్చిపోకూడదన్నారు. అదేవిధంగా జై జవాన్ జై కిసాన్ అంటూ అహర్నిశలు కష్టపడుతున్న రైతులను కూడా ఎప్పటికి మర్చిపో కూడదన్నారు. నేటి యువత దేశం కోసం పాటుపడే విధంగా తయారవ్వాలని, వీర జవాన్ ను ఆదర్శంగా తీసుకుని దేశానికి పేరు




తీసుకు రావాలని తెలియజేశారు. గ్రామ ప్రజల కోసం స్వేచ్ఛ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపుల ద్వారా ప్రజలు మెరుగైన చికిత్స పొంది ఆరోగ్యాన్ని కాపడు కోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రమాపల్లి కూటమి నాయకులు రేలంగి వెంకటరావు, రేలంగి బుజ్జి, కంటిబోయినా ప్రసాద్, నూకలామంతి నాగు, ద్వారంపూడి చల్లారవు, బండి రఘుబాబు, నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ జట్లా విజయ్ బాబు, సలీపల్లి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# శృంగార వల్లభుని శనివారం ఆదాయం రూ. 4.39 లక్షలు



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం మండలంలోని తొలి తిరుపతిగా ప్రసిద్ధి చెందిన శ్రీ శృంగార వల్లభ స్వామి దేవస్థానానికి శనివారం ఒక్కరోజు ఆధాయంగా రూ. 4, 39, 392 ఆదాయం వచ్చింది. శనివారం సాయంత్రం ఆలయ కార్యనిర్వాహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం శనివారం ఆలయానికి సుమారు 50 వేలు మంది భక్తులు విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నట్టు తెలిపారు. స్వామి వారిని ప్రత్యేక పూల అలంకరణలో ఉంచగా భక్తుల స్వామి వారిని దర్శించుకుని తరించారన్నారు. ఈ సంద ర్భంగా ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 2,86,540, అన్నదాన విరాళములు ద్వారా రూ. 1,13,968, కేశ ఖండన ద్వారా రూ. 4640, తులాభారం ద్వారా రూ. 800, లడ్డు ప్రసాదం ద్వారా రూ. 23,595లు వెరశి రూ. 4,39,392లు ఆదాయం సమకూరినట్టు ఆయన తెలిపారు. దేవస్థానం తరుపున భక్తులకు పులిహోర ప్రసాదం ఉచితంగా పంపిణీ చేసామన్నారు. ఆలయంలో సుమారు 14 వేల మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరించినట్టు ఆయన తెలిపారు. ఈ పూజల్లో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటినారాయణాచార్యులు, ధర్మకర్తల మండలి చైర్మన్ మెయిళ్ళ సంధ్య కృష్ణమూర్తి, ధర్మకర్తలు, గ్రామస్తులు పాల్గొని భక్తులకు సేవలు అందించారు.

# డిప్యూటీ బ్యాంక్ మేనేజర్ బెట్టింగ్ పిచ్చి.. లాకర్ల నుంచి రూ. 3.5 కోట్ల బంగారం దొంగిలించి




**బెంగళూరు :** కష్టమర్లకు అండగా నిలవాల్సిన బ్యాంక్ డిప్యూటీ మేనేజర్ బరితెగించాడు. బెట్టింగ్ పిచ్చితో కస్టమర్లను దారుణంగా మోసం చేశాడు. బ్యాంకు లాకర్ల నుంచి ఏకంగా రూ.3.5 కోట్ల విలువైన బంగారాన్ని దొంగిలించాడు. ఆ బంగారంతో ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌లు ఆడాడు. ఈ సంఘటన కర్ణాటకలో ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన పూర్తి వివరాల్లోకి వెళితే.. బెంగళూరులోని ఓ బ్యాంక్‌లో పని చేస్తున్న డిప్యూటీ మేనేజర్ ఆన్‌లైన్ బెట్టింగ్స్‌కు బానిస అయ్యాడు. బెట్టింగ్‌లు ఆడటానికి డబ్బుల కోసం కన్నింగ్ ప్లాన్ వేశాడు. తను పని చేసే బ్యాంక్ లాకర్లలోని బంగారాన్ని టార్గెట్ చేశాడు. ఉన్నతాధికారులకు తెలియకుండా లాకర్ల నుంచి ఏకంగా 2.7 కేజీల బంగారాన్ని దోచేశాడు. ఆ బంగారాన్ని ఓ ఫినాన్స్ కంపెనీలో తనఖా పెట్టాడు. వచ్చిన డబ్బులతో ఆన్‌లైన్‌లో బెట్టింగులు ఆడాడు. బ్యాంకు లాకర్ల నుంచి పెద్ద మొత్తంలో బంగారం పోయిందని గుర్తించిన చీఫ్ మేనేజర్.. గిరి నగర్ పోలీసులను ఆశ్రయించాడు. ఫిబ్రవరి 5వ తేదీన దొంగతనంపై ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోలీసులు డిప్యూటీ మేనేజర్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం బయటపడింది. నిందితుడు రూ.3.5 కోట్ల విలువ చేసే బంగారాన్ని దొంగిలించినట్లు పోలీసులు గుర్తించారు. అతడి వద్ద నుంచి 700 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. మిగిలిన బంగారాన్ని కూడా రాబట్టే పనిలో పడ్డారు. ఈ సంఘటనపై డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ లోకేశ్ బీ జగలసార్ మాట్లాడుతూ.. 'ఈ కేసుకు సంబంధించి డిప్యూటీ బ్యాంక్ మేనేజర్‌ను అరెస్ట్ చేశాం. బంగారాన్ని రికవరీ చేసే పనిలో ఉన్నాం. ఇప్పటి వరకు 700 గ్రాముల బంగారాన్ని రికవరీ చేశాం. ఫినాన్స్ కంపెనీ వాళ్లు మాకు సరిగా సహకరించటం లేదు. మేము కోర్టు ద్వారా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం' అని అన్నారు.

# బ్లాక్ బస్టర్ కాంబో మరోసారి కలిసింది!




సాదా సీదా క్యారెక్టర్లతో ఇండస్ట్రీలోకి ప్రవేశించి కోలీవుడ్ లోని టాప్ స్టార్లలో ఒకడిగా స్థానాన్ని సొంతం చేసుకున్నాడు హీరో శివ కార్తికేయన్. 25వ మూవీ పరాశక్తితో ఈ సంక్రాతికి ప్రేక్షకుల ముందుకొచ్చాడు. హిందీ వ్యతిరేకోద్యమం నేపథ్యంలో రూపొందిన ఈ సినిమాకు ఫస్ట్ డే నుంచే డివైడ్ టాక్ వినిపించింది. అయినా సరే బాక్సాఫీస్ వద్ద వంద కోట్లు రాబట్టి ఔరా అనిపించింది. ఇప్పుడు 26వ ప్రాజెక్ట్‌ని ప్రకటించాడు. దీన్ని రాజ్‌కమల్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై కమల్ హాసన్, మహేంద్రన్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. శివకుమార్ మురుగేషన్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీకి సియోన్ అనే టైటిల్‌ని ఫైనల్ చేశారు. సోమవారం ఫస్ట్ లుక్ టైటిల్ పోస్టర్‌ని విడుదల చేసిన మేకర్స్ మంగళవారం (ఫిబ్రవరి 17) ఉదయం 10 గంటలకు చెన్నైలో సియోన్ సెలబ్రేషన్స్ పేరుతో నిర్వహించనున్న ప్రత్యేక ఈవెంట్‌లో ఈ మూవీకి సంబంధించిన మరిన్ని కీలక అప్‌డేట్‌లని రివీల్ చేయబోతున్నారు. శివ కార్తికేయన్, రాజ్‌కమల్ ఇంటర్నేషన్ బ్యానర్‌పై కమల్ కాంబినేషన్‌లో 2024లో విడుదలైన అమరన్ పాన్ ఇండియా వైడ్‌గా ఏ స్థాయి సంచలనాలు సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయిలో రూ.300 కోట్లకు మించి వసూళ్లని రాబట్టి సరికొత్త రికార్డులు సృష్టించింది. ఈ సంచలన విజయం తరువాత హిట్ బ్లాక్‌బస్టర్ హిట్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా సియోన్ కావడంతో దీనిపై అంచనాలు మొదలయ్యాయి. సరికొత్త పాయింట్‌లో రూరల్ విలేజ్ స్టోరీగా దీన్ని తెరపైకి తీసుకొస్తున్నారు. ఫాంటసీ ఎలిమెంట్స్‌కు స్పిరిట్యువల్ అంశాలని జోడించి ఓ రూటెడ్ స్టోరీని అందించబోతున్నారు.

ఇందులో శివకార్తికేయన్ మాస్ క్యారెక్టర్‌లో కనిపించి ఆకట్టుకోబోతున్నాడు. వీరం ఉండు వెట్రి ఉండు అనే ట్యాగ్ లైన్‌తో రూపొందుతున్న ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంటోంది. పురివిప్పిన నెమలి వెనుక భాగంలో ఉండగా ముందు కత్తిపట్టుకుని, మెడలో కరుంగలి మాల ధరించి, అడ్డబొట్టుతో శివకార్తికేయన్ కనిపిస్తుండగా చుట్టూ నెమలులు కనిపిస్తున్న తీరు ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇందులో శివకార్తికేయన్ కుమారస్వామి భక్తుడిగా మురుగన్‌గా పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో కనిపించనున్నాడు. బ్యాక్ టు బ్యాక్ డిఫరెంట్ మూవీస్, స్టోరీస్‌తో ఆకట్టుకుంటున్న శివ కార్తికేయన్ ఈ సినిమాతో తమిళ, తెలుగు ప్రేక్షకులకు ఎలాంటి సర్‌ప్రైజ్ ఇస్తాడో తెలియాలంటే మంగళవారం ఉదయం 10 గంటల వరకు వేచి చూడాల్సిందే.


# స్టార్‌బాయ్ సిద్ధూతో క్రేజీ డైరెక్టర్ సినిమా కాదా?



స్టార్ బాయ్ సిద్ధూ డీజె టిల్లు, టిల్లూ స్క్వేర్ సినిమాలతో తనదైన మార్కు క్రైమ్ కామెడీ సినిమాలని అందించిన బ్యాక్ టు బ్యాక్ సూపర్ హిట్‌లని సొంతం చేసుకున్నాడు. మంచి మార్కెట్‌ని ఏర్పరచుకున్న సిద్దూ జొన్నలగడ్డ ఆ తరువాత స్పై కామెడీ డ్రామా అంటూ చేసిన జాక్, రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో చేసిన తెలుసు కదా చిత్రాలు బ్యాక్‌టు బ్యాక్ బాక్సాఫీస్ వద్ద తీవ్ర నిరాశకు గురి చేశాయి. ప్రస్తుతం రవికాంత్ పేరేపు డైరెక్ట్ చేస్తున్న మూవీలో నటిస్తున్నాడు. దీనికి సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది. ఇదిలా ఉంటే సార్, లక్కీ భాస్కర్ సినిమాలతో వరుసగా సక్సెస్‌లని సొంతం చేసుకుని క్రేజీ డైరెక్టర్‌గా పేరు తెచ్చుకున్న వెంకీ అట్లూరితో కలిసి సిద్దూ జొన్నలగడ్డ ఓ క్రేజీ ప్రాజెక్ట్ని చేయబోతున్నాడని తెలిసింది.

ప్రస్తుతం వెంకీ అట్లూరి కోలీ వుడ్ స్టార్ సూర్య కథానాయకుడిగా ఓ భారీ ఫ్యామిలీ యాక్షన్ డ్రామాని రూపొందిస్తున్న విషయం తెలిసిందే. ప్రేమలు-ఫేమ్ మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీకి విశ్వనాథం అండ్ సన్స్ అనే టైటిల్‌ని పరిశీలిస్తున్నారు. షూటింగ్ చివరి దశకు చేరుకోవడంతో పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు మొదలు పెట్టారు. ఈ నేపథ్యంలోనే వెంకీ అట్లూరి ఫస్ట్ టైమ్ స్టార్ బాయ్ సిద్దూ జొన్నలగడ్డతో కలిసి పని చేయబోతున్నాడని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే వీరిద్దరు కలిసి వర్క్ చేయబోయేది థియేట్రికల్ మూవీ కోసం కాదని, వెబ్ సిరీస్ కోసమని తెలిసింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ నెట్‌ఫ్లిక్స్ కోసం వీరిద్దరు కలిసి వర్క్ చేయబోతున్నారట. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానున్నట్టుగా టాలీవుడ్ వర్గాల కథనం. ఫ్యామిలీ ఎమోషన్స్‌కు ఎంటర్‌టైన్‌మెంట్‌ని జోడించి సినిమాలు రూపొందించడంతో దిట్ట అని వెంకీ అట్లూరి ఇప్పటికే లక్కీ భాస్కర్ సినిమాతో నిరూపించుకున్నాడు. లైఫ్‌లో ఓడిపోయిన ఓ ఫ్యామిలీ మ్యాన్ ఎమోషనల్ జర్నీగా ఈ మూవీని వెంకీ అట్లూరి తెరకెక్కించిన తీరు ప్రతి ఒక్కరినీ విశేషం ఆకట్టుకుంది. ఓటీటీలోనూ ఈ మూవీకి మంచి ఆదరణ లభించడం, వెంకీ అట్లూరి టేకింగ్‌కి ప్రశంసలు దక్కడంతో నెట్ ఫ్లిక్స్‌లో వీవర్షిప్ పెరిగిందట. థియేట్రికల్ రిలీజ్‌కు మించి ఈ మూవీకి ఓటీటీలో ఆదరణ దక్కింది. ఫ్యామిలీ ఆడియన్స్ ఆదరణ పెరగడంతో వెంకీ సినిమాలకు నెట్ ఫ్లిక్స్‌లో మంచి డిమాండ్ ఏర్పడింది. దానికి సిద్దూ జొన్నలగడ్డ కూడా తోడవ్వడంతో యూత్ ఆడియన్స్ కూడా ఎట్రాక్ట్ అయ్యే అవకాశం ఉందని గ్రహించిన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత సూర్యదేవర నాగవంశీ ఈ క్రేజీ కాంబినేషన్‌లో వెబ్ సిరీస్‌కు ప్లాన్ చేస్తున్నాడు. నెట్‌ఫ్లిక్స్ కూడా సపోర్ట్ చేస్తుండటంతో దీనిపై అంచనాలు ఏర్పడ్డాయి. అయితే గత చిత్రాల తరహాలో క్యారెక్టర్ డ్రైవెన్ స్టోరీతో వెంకీ ఇంప్రెస్ చేస్తే సిద్దూ వెంకీల కాంబోతో రానున్న ఈ సిరీస్ అత్యంత చర్చనీయాంశంగా నిలిచే సిరీస్‌గా మారే అవకాశం ఉంది.

# సమ్మర్ మొదలవకనే.. హీట్ పెంచేస్తోన్న డింపుల్ హాయతి!



ఒకవైపు సినిమా షూటింగ్లో బిజీగా ఉంటూనే.. మరొకవైపు అభిమానులను ఆకట్టుకోవడానికి గ్లామర్ విందు వడ్డిస్తున్నారు హీరోయిన్స్. అందులో భాగంగానే వెకేషన్ ఏదైనా సరే సం దర్భం లేకపోయినా సరే ఇలా గ్లామర్ వలకబోస్తూ ఫాలోవర్స్‌ను పెంచుకుంటున్నారు. మరికొంతమంది తమ సినిమా ప్రమో షన్స్ కోసం ఇలా గ్లామర్ విందు వడ్డిస్తూ ఆ ఫోటోలను షేర్ చేస్తూ.. తమ సినిమాపై అంచనాలు పెంచుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే తమ అందాలతో ప్రేక్షకులను ఆకట్టుకుం టున్న హీరోయిన్స్‌లో డింపుల్ హాయతి కూడా ఒకరు. అందంతో, అభినయంతో ఆకట్టుకుంటూ స్వతంత్రంగా ఇండస్ట్రీలో ఒక స్థాయికి ఎదగాలని ప్రయత్నిస్తున్న ఈ సెలబ్రిటీ కిడ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. 2017లో గల్ఫ్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈమె యురేకా, అభినేత్రి 2 వంటి చిత్రాలలో నటించింది..కానీ 2019లో మెగా ప్రిన్స్ హీరో వరుణ్ తేజ్ హీరోగా వచ్చిన గద్దెలకొండ గణేష్ సినిమాలో "జర్ర జర్ర" అనే స్పెషల్ సాంగ్ చేసి ఊహించని పాపులారిటీ సొంతం చేసుకుంది. ఇక తర్వాత ఖిలాడి సినిమాతో మరో విజయాన్ని అందుకున్న ఈమె.. రామబాణం సినిమా చేసి రెండేళ్లు ఇండస్ట్రీకి దూరమయింది. మళ్లీ ఇటీవల రవితేజ హీరోగా వచ్చిన భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా ప్రమో షన్స్‌లో భాగంగానే తాను ఇండస్ట్రీ పెద్ద దివంగత దర్శక ధీరుడు దాసరి నారాయణరావు మనవరాలు అని, ప్రముఖ సీనియర్ నటీమణి ప్రభ తనకు నానమ్మ అవుతుందని చెప్పి అందరిని ఆశ్చర్యపరిచింది. పోతే ఇన్ని రోజులు ఈ విషయాన్ని బయట పెట్టని ఈమె సడన్గా ఈ సినిమా ప్రమోషన్స్‌లో తన బ్యాగ్రౌండ్ గురించి చెప్పి అందరిని ఆశ్చర్యపరిచింది. ఇదిలా ఉండగా ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటున్న డింపుల్ హాయతి తాజాగా మరోసారి అందాలు ఆరబోస్తూ హీట్ పెంచిందని చెప్పాలి. ఇక మహాశివరాత్రి అయిపోయిందో లేదో ఇంకా సమ్మర్ మొదలు కాలేదు అప్పుడే తన అందాలతో హీట్ పుట్టిస్తూ అభిమానులను రెచ్చగొడు తోంది. తాజాగా బ్లూ కలర్ చీర కట్టుకున్న ఈమె.. అందులో తన అందాలను ఆరబోస్తూ షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారుతున్నాయి. ఇక అమ్మడి గ్లామర్‌కి అభిమానులు ఫిదా అవ్వడమే కాకుండా పలు రకాల కామెంట్లు చేస్తూ కామెంట్ బాక్స్ నింపేస్తున్నారు. ూశ్రీంశీ =ఝుఎ - సినిమాలతో పాటు డిగ్రీలు..డాక్టరేట్లు! డింపుల్ హాయతి తెలుగు, తమిళ్, హిందీలో సినిమాలు చేయడమే కాకుండా అటు కన్నడలో కూడా అరంగేట్రం చేసి తన డెబ్యూ సినిమాతో అక్కడ కూడా మంచి పేరు దక్కించుకుంది. ఇక ప్రస్తుతం మరికొన్ని ప్రాజెక్టులకు ఈమె గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. అందులో భాగంగానే ఇటు సోషల్ మీడియాలో కూడా ఫాలోవర్స్‌ను పెంచుకునే పనిలో పడింది డింపుల్ హాయతి.

# టైటిల్స్.. ఇకపై జాగ్రత్త పడకపోతే ఇబ్బందులేనా?




టాలీవుడ్‌లో ఈ మధ్య సినిమా టైటిల్స్ విషయంలో కొత్త టెన్షన్ మొదలైంది. షూటింగ్ పూర్తై, ప్రమోషన్లు స్టార్ట్ అయిన తర్వాత కూడా చివరి నిమిషంలో టైటిల్స్ మార్చాల్సిన పరిస్థితి నిర్మాతలకు తలనొప్పిగా మారుతోంది. ముఖ్యంగా సెన్సార్ అభ్యంతరాల కారణంగా మార్చాల్సి వస్తుండటం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన కపుల్ ఫ్రెండ్లీ మూవీకి ఇదే సమస్య ఎదురైంది. మొదట ఫిక్స్ చేసిన టైటిల్‌పై సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. కపుల్ ఫ్రెండ్లీ అనే పేరు బదులుగా ఫ్రెండ్లీ కపుల్‌గా మార్చితేనే యూ/ఏ సర్టిఫికెట్ ఇస్తామని సూచించారట. అయితే అప్పటికే మూవీ టీమ్ ప్రమోషన్లపై భారీగా ఖర్చు చేసింది. పోస్టర్లు, టీజర్లు, సోషల్ మీడియా క్యాంపెయిన్లు నిర్వహించింది. అవన్నీ కపుల్ ఫ్రెండ్లీ టైటిల్ తో నడవడంతో లాస్ట్ మినిట్‌లో టైటిల్ మార్చడం కష్టమైందని టాక్ వినిపిస్తోంది. దీంతో అదే పేరుతో రిలీజ్ చేయాల్సి వచ్చిందని మూవీ టీమ్ ఇప్పటికే వివిధ ఈవెంట్స్‌లో వెల్లడించింది. ఇప్పుడు ఇదే పరిస్థితి మరో చిన్న చిత్రానికి కూడా ఎదురైంది. యంగ్ హీరో సుహాస్ లీడ్ రోల్‌లో నటిస్తున్న కొత్త సినిమా మొదట 'హే భగవాన్' అనే టైటిల్ తో ప్రారంభమైంది. అయితే తాజాగా దాన్ని మార్చి 'హే బల్వంత్'గా మేకర్స్ ప్రకటించారు. ఒక్కసారిగా టైటిల్ మారడంతో ప్రేక్షకులు కూడా షాక్ అయ్యారు. భగవాన్ అనే పదం మతపరమైన భావోద్వేగాలకు సంబంధించినదిగా ఉండటంతో సెన్సార్ నుంచి సూచనలు వచ్చాయని ప్రచారం సాగుతోంది. ఎలాంటి వివాదాలు తలెత్తకుండా ముందుగానే పేరు మార్చినట్టు సమాచారం. అందులో నిజమెంత అనేది తెలియకపోయినా.. కొత్త పోస్టర్లతో హే బల్వంత్‌గా రీ బ్రాండ్ చేశారు మేకర్స్. టైటిల్ అంటే కేవలం పేరు మాత్రమే కాదు, అది సినిమా బ్రాండ్. ఒకసారి ప్రమోషన్స్ మొదలైతే ప్రేక్షకుల్లో ఆ పేరే గుర్తింపు తెస్తుంది. ఇలాంటి సమయంలో మార్పులు చేయడం నిర్మాతలకు అదనపు ఖర్చుతో పాటు గందరగోళం సృష్టిస్తోంది.

ఏదేమైనా, వరుసగా రెండు సినిమాలకు టైటిల్ ఇష్యూ రావడంతో ఇకపై దర్శకనిర్మాతలు ముందుగా సెన్సార్ నిబంధనలు చెక్ చేసుకుని ఫైనల్ చేయాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. లేకపోతే రిలీజ్ టైమ్లో ఇలాంటి చిక్కులు తప్పవని ఇండస్ట్రీలో చర్చ సాగుతోంది. ఎందుకంటే సెన్సార్ సభ్యులు.. తమ నిబంధనలు, సున్నితమైన పదాలు, డబుల్ మీనింగ్లు లేదా మతపరమైన సూచనలపై ఎక్కువ జాగ్రత్తలు తీసుకుంటున్నారని సమాచారం. అందుకే టైటిల్ ఫైనల్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని అంతా సూచిస్తున్నారు. విడుదల సమయానికి ఇలాంటి మార్పులు తప్పించుకోవాలంటే ముందుగా సెన్సార్ నుంచి క్లారిటీ తీసుకోవడం అవసరమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందచేసిన సీతంరాజు సుధాకర్







**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ప్రజలు కష్టకాలంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న సమయంలో వారికి అండగా నిలవాలనే సంకల్పంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సీతంరాజు సుధాకర్ లబ్ధిదారులకు అందజేసి, వారికి ధైర్యం చెప్పారు.

లబ్ధిదారుల వివరాలు:

మీడతాన రావణమ్మ - 51,000 (28వ వార్డు), భీమవరపు దేముడమ్మా - 1,58,739 (29వ వార్డు), సమ్మంగి కోమలి - 50,000 (29వ వార్డు), మీదురి లలిత - 93,231 (29వ వార్డు), కొరటాన రుత్విక - 89,931 (29వ వార్డు), స్వాతి చెల్లిబోయిన - 40,000 (29వ వార్డు), డోకార రమణ - 89,258 (30వ వార్డు), బండారి పద్మ - 32,028 (30వ వార్డు), ధనాల వరలక్ష్మి - 23,920 (30వ వార్డు), పేలూరి సూరి అప్పారావు - 33,799 (31వ వార్డు), జిల్లెల శాన్విక - 69,591 (31వ వార్డు), పూడి భారతి - 72,510 (34వ వార్డు), చెల్లపల్లి ఎల్లమ్మ - 52,937 (34వ వార్డు), కొనతాల ప్రకాష్ - 1,08,956 (35వ వార్డు), మున్నం బాలాజీ - 41,984 (35వ వార్డు), వాడమాధుల రమేష్ కుమార్ - 75,000 (39వ వార్డు), పిల్లి సత్యకళ్యాణి - 40,000 (39వ వార్డు), బత్తుల చంద్ర ప్రభావతి - 32,100 (41వ వార్డు), వాలిశెట్టి ముత్తు రాజు - 61,910 (41వ వార్డు). మొత్తం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 13,00,294/- లబ్ధిదారులకు అందజేయబడింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, కష్టకాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిన సహాయం తమకు ఎంతో ఉపశమనం కలిగించిందని తెలిపారు. తమకు చేదోడు వాదోడుగా నిలిచిన సీతంరాజు సుధాకర్‌కి మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మరియు 41వ వార్డు టీడీపీ అధ్యక్షులు ఐతి. మధుబాబు, ఐతి. రవికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు మరియు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# డిడి సదాశివరావు సేవలు ప్రశంసనీయం

- ఘనంగా సత్కరించిన వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్
- ప్రభుత్వ నిబంధనల మేరకు సంపూర్ణ సహకారం, డిడి





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా సేవలందిస్తున్న సదాశివరావు సేవలు ప్రశంసనీయమని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు (ఎన్‌ఏజే) లు కొనియాడారు.

శనివారం డిపిఆర్‌ఓ కార్యాలయంలో సదాశివరావును పలువురు వర్కింగ్ జర్నలిస్టులతో కలిసి ఫెడరేషన్ నేతలు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా విశాఖ జిల్లాలో ఇప్పటికే జారీ చేసిన అక్రిడేషన్లు. ప్రస్తుతం జిల్లా అధికార యంత్రాంగం ద్వారా నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు వంటి వివరాలను వీరు అడిగి తెలుసుకున్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పూర్తిస్థాయిలో సహకరించాలని డిడిని ఫెడరేషన్ నేతలు కోరారు. ఈ సందర్భంగా డిడి సదాశివరావు మాట్లాడుతూ తాను ఇప్పటికే ఎన్నో జిల్లాల్లో పనిచేయడం జరిగిం దని అయితే ప్రభుత్వ నిబంధనల మేరకు తమ వంతు అన్ని విషయాల్లో సహకారం ఉంటుందన్నారు. జిల్లాలో జర్నలిస్టులు సహకారం కూడా బాగుందని డిడి సదాశివరావు ఆకాంక్షించారు. ఈ ఈ సందర్భంగా డిడి సదాశివరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్ఓ కిషోర్ ఫెడరేషన్ విశాఖ జిల్లా అధ్యక్షులు పి నారాయణ, ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాస రావు, విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు ఇ.ఈశ్వరరావు, కార్యదర్శి కె. మదన్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఏ. సాంబశివరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.రవికుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ఈశ్వరరావు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు వెంకటేష్, కార్యదర్శి ఖాదర్, ఏపీబీజేఏ అధ్యక్షులు భాషా, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్, కార్యదర్శి కొచ్చర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం






**కరప, (రాజధాని వార్తలు):** కరప మండలం, అరట్లకట్ట ముత్యాల సుబ్బన్న మెమోరియల్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు మొహమ్మద్ తాజుద్దీన్ ఉద్యోగ విర మణ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. శ్రీనివాస్ మాట్లాడుతూ మొహమ్మద్ తాజుద్దీన్ 1995 సంవత్సరంలో ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించి, గత 30 సంవత్సరాలుగా నిరంతర సేవలందించారన్నారు. తన ఉపాధ్యాయ జీవితంలో ఆయన నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణతో విద్యార్థుల అభివృద్ధి కోసం అలుపెరగని కృషి చేశారని తెలిపారు. విద్యార్థుల పట్ల అపారమైన మమకారం, సేవా దృక్పథం కలిగి అందరికీ ఆదర్శ ఉపాధ్యాయునిగా నిలిచారని, తమిద్దరం కలిసి 12 సంవత్సరాలు వర్క్ చేసామని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సహచర ఉపాధ్యాయులు, సిబ్బంది, బంధువులు కలిసి తాజుద్దీన్ని దుశ్శాలువా, పుష్పగుచ్ఛాలతో సన్మానించి, వారి సేవలను ప్రశంసించారు. ఎంఈఓలు కే బుల్లి కృష్ణవేణి, పి.సత్యనారాయణ ప్రసంగిస్తూ ఆయన సేవలు పాఠశాలకు చిరస్మరణీయమని కొనియాడారు. కూటమి నాయకులు మాట్లాడుతూ ఇలాంటి ఉపాధ్యాయులు మా స్కూల్ నందు పనిచేయుట విద్యార్థులు చేసుకున్న అదృష్టమని, ఇలాంటి మంచి వ్యక్తి ఈ స్కూల్లో ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం జరగడం మా అందరికీ ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లి దండ్రులు, బంధుమిత్రులు పాల్గొని అభినందనలు తెలిపారు.

# ఘనంగా దామోదరం సంజీవయ్య జయంతి

- ఉత్తమ పరిపాలన దక్షుడు, నిడారంబరతకు నిజాయితీపరుడుగా జీవించిన సంజీవయ్య - మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి సంజీవయ్య



**అమలాపురం, (రాజధాని వార్తలు):** భారతదేశపు మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రిగా, కాంగ్రెస్ పార్టీ దళిత అధ్యక్షునిగా, అత్యంత నిరాడంబరమైన వ్యక్తిగా ఉత్తమ పరిపాలన దక్షుడిగా దామోదరం సంజీవయ్య కీర్తి ప్రతిష్టలు సంపాదించుకున్నారని జిల్లా రెవెన్యూ అధికారి కొత్త మాధవి అన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టరేట్ నందు దామోదరం సంజీవయ్య 105 వ జన్మదిన వేడుకలను సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు అలంకరించి పుష్పగుచ్ఛాలతో ఘనంగా నివాళులర్పించారు. దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా పనిచేసిన దామోదరం సంజీవయ్య జయంతిని ప్రతి ఏటా ఫిబ్రవరి 14న జరుపుకుంటారన్నారు. 1921 ఫిబ్రవరి 14న జన్మించిన ఆయన 38 ఏళ్ల పిన్న వయసులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా అమూల్యమైన సేవలందించారన్నారు. అజాత శత్రువుగా, నిజాయితీపరుడిగా పేరుగాంచారన్నారు. అత్యంత నిరాడంబరమైన వ్యక్తిగా,ఉత్తమ పరిపాలనా దక్షుడిగా సంజీవయ్య గుర్తింపు పొందారన్నారు. రాజకీయాలకే వన్నె తెచ్చిన మహనీయుడు సంజీ వయ్య అని కొనియాడారు. సామాజిక అణిచివేతకు గురైన తరగతుల నుండి వచ్చిన వ్యక్తులు అనేక కష్టాలను అధిగమించి ఉన్నత వ్యక్తిత్వంతో సమాజమే గౌరవించే స్థితికి ఎదగడం కొందరికే సాధ్యమవుతుందని అలాంటి వారిలో సంజీవయ్య ముందు వరుసలో ఉన్నారన్నారు. నీతివంతమైన అసమానతలు లేని సమస్యలు లేని సమాజాన్ని ఆకాంక్షించి దిశగానే పని చేశారన్నారు. సంజీవయ్య పాలనలో ప్రధాన సంస్కరణలైన పేదల సంక్షేమం, అవినీతి నిర్మూలన, భూ సంస్కరణలు ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయన్నారు. భూసంస్కరణల ద్వారా లక్షలాది ఎకరాల బంజరు భూములను నిరుపేదలకు పంచారన్నారు. హైదరాబాద్- సికింద్రాబాద్‌లో పరిశ్రమల కోసం 2 వేల ఎకరాల భూసమీకరణ జరిగిందన్నారు. దేశంలో తొలిసారి అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఆయన పాలనా కాలంలోనే ఏర్పాటు చేశారన్నారు. సరోజినిదేవి కంటి ఆసుపత్రి, రవీంద్ర భారతి, లలిత కళల అకాడమీలు సంజీవయ్య స్థాపించారన్నారు. రిజర్వేషన్లు, సంక్షేమం, ఎస్సీ, బీసీలకు రిజర్వేషన్లు పెంచారన్నారు. వృద్ధాప్య పెన్షన్లు, కార్మికులకు బోనస్ పథకాలు ఆయనే ప్రారంభించారన్నారు. పరిశ్రమలు, కార్మిక చట్టాలు, పరిశ్రమలు లఘు పరిశ్రమలు గనుల అభివృద్ధి కార్పొరేషన్లు ఏర్పాటు, ఒప్పంద కార్మికులు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, కనీస వేతనాలు వంటి చట్టాలు అమలు చేశారన్నారు. పేదల సంక్షేమం కోసం అనేక సంస్కరణలు తీసుకు వచ్చి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. నిజాయితీకి మారుపేరు అయిన ఆయన జీవితం అందరికీ ఆదర్శవంతం, స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకునేలా అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం వేడుకలను నిర్వహిస్తోందన్నారు. నీతి, సేవాభావాన్ని అనుసరించి ప్రజలకు న్యాయసేవలు అందించాలనీ ల్యాండ్ సర్వేలు, రెవెన్యూ సంస్కర ణల్లో ఆయన ఆశయాలను పాటిస్తూ గ్రామీణ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. పులిచింతల, గాజుల దిన్నె ప్రాజెక్టులు ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత శాఖ అధికారిని పి జ్యోతిలక్ష్మిదేవి, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ప్రసాద్, కలెక్టరేట్ పరిపాలనాధికారి కడలి కాశీ విశ్వేశ్వరరావు, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ అరుణ, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, వికాస జిల్లా మేనేజర్ గోళ్ళ రమేష్ సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది వసతి గృహ బాలికలు పాల్గొన్నారు.


# మెడికల్ మాఫియాను అరికట్టాలని ధర్నా




**గూడూరు, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో పేట్రేగిపోతున్న మెడికల్ మాఫియాను అరికట్టాలని భారత సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ.శశికుమార్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి కే.నారాయణ తదితరులు మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి అసమర్థ పాలనతో వైద్య ఆరోగ్యశాఖ పూర్తిగా నిర్వీర్యమై పోతోందన్నారు. ప్రభుత్వ మెడికల్ ఆస్తులను ప్రైవేటుపరం చేయడానికి సిద్ధమవుతోందన్నారు. ఈ చర్యలను ఏమాత్రం సహించబోమన్నారు. నకిలీ మందులు విచ్చలవిడిగా తయారు అవుతున్నాయని, ప్రధాన కంపెనీల ఒకటి అర అక్షరాలను మార్చి ప్రజల జీవితాలతో ఆటలాడుతున్న నకిలీ మందుల కంపెనీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మెడికల్ షాపులపై డ్రగ్ ఇన్స్పెక్టర్ల పర్యవేక్షణ కొరవడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్సాఫ్ రాష్ట్ర నాయకులు షేక్ జమాలుల్లా మాట్లాడుతూ ప్రైవేటు అస్పత్రులు, మెడికల్ షాపులు దోపిడీకి అడ్డూ అదుపూ లేకుండా పోతోందన్నారు. గతంలో అనారోగ్యంతో ఆస్పత్రికి వెళితే ఆ వ్యాధి నయం అయ్యేందుకు మాత్రమే వైద్యులు మందులు ఇచ్చేవారన్నారు. నేడు ఆ పరిస్థితి లేదన్నారు. ఒక వ్యాధి నయం చేసుకునేందుకు ఆస్పత్రికి వెళితే నాలుగు రోగాలు వెంట తెచ్చుకునే దారుణమైన పరిస్థితి దేశంలో నెలకొందన్నారు. తలనొప్పి అని ఆస్పత్రికి వెళ్లినా స్కానింగ్‌లు, రక్త పరీక్షలు అంటూ వేల రూపాయలు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి చర్యలను చూస్తూ ఊరుకోమని, మెడికల్ మాఫియాపై నకిలీ మందుల దందాలపై భారత కమ్యూనిస్టు పార్టీ ఆందోళనలు ఉధృతం చేస్తామని అవసరమైన నేపథ్యంలో ప్రత్యక్ష పోరాటాలకు కూడా వెనకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, ఏఐటీయూసీ, ఇన్సాఫ్, ఆటో యూనియన్, ప్రజా నాట్యమండలి, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు గోపాలయ్య, క్రాంతికుమార్, చల్లా వెంకటేశ్వర్లు, సయ్యద్ రిజ్వాన్, వెంకటేశ్వర్లు, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రచందనం ముద్దాయిలు ఇద్దరిపై పీడీ యాక్ట్





**తిరుపతి, (రాజధాని వార్తలు):** ఎర్రచందనం అక్రమ రవాణాకు చెందిన పలు కేసుల్లో ముద్దాయిలుగా ఉన్న కర్నాటకకు చెందిన సయ్యద్ ఫైరోజ్ ఎలియాస్ ఫైరోజ్ ఎలియాస్ సయ్యద్ ఎలియాస్ ఫైరు 38, చిత్తూరు జిల్లాకు చెందిన రాజశేఖర్ ఎలియాస్ రాజా బాబు ఎలియాస్ బూసి 33లపై టాస్క్ ఫోర్స్ అధికారులు పీడీ యాక్ట్ అమలు చేశారు. టాస్క్‌ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణ అమలులో భాగంగా టాస్క్‌ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ అధ్వర్యంలో ఏఎస్పీ జె.కులశేఖర్ మార్గ నిర్దేశకత్వంలో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధించడమే కాకుండా, ఎక్కువ కేసుల్లో ఎర్రచందనం అక్రమ రవాణా వృత్తిగా చేసుకుని, ముఠాగా ఏర్పడి స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న వారిపై పీడీ యాక్ట్‌లు అమలు చేస్తున్నారు.ఇందులో భాగంగా ఇద్దరు ముద్దాయిలు సయ్యద్ ఫరోజ్ ఎలియాస్ ఫైరోజ్ ఎలియాస్ ఫైరు, రాజశేఖర్ ఎలియాస్ రాజబాబు ఎలియాస్ బూసిలపై పీడీ యాక్ట్ అమలుకు టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బారాయుడు సిఫారసు చేశారు. ఈ మేరకు తిరుపతి జిల్లా కలెక్టరు, జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, వీరిపై పీడీ యాక్ట్ అమలుకు ఉత్తర్వులు జారీ చేశారు.వీరిద్దరూ ఎర్రచందనం కొల్లగొడుతూ, వన్య మృగాల చట్టాలను ఉల్లంఘించి నేరాలు చేస్తూ ప్రజాజీవనానికి అటంకం కలిగిస్తున్నట్లు గుర్తించారు. పీడీ యాక్ట్ అమలులో భాగంగా నిందితులను కడప సెంట్రల్ జైలుకు తరలించారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధకంలో భాగంగా పీడీ యాక్ట్ అమలు చేయడానికి వెనుకాడబోమని టాస్క్ ఫోర్సు ఎస్పీ శ్రీనివాస్ హెచ్చరించారు. ఎర్రచందనం కేసుల్లో ఇప్పటికే అనేక మందికి శిక్షలు పడ్డాయని గుర్తు చేశారు. యువత ఎర్రచందనం అక్రమ రవాణాకు ప్రయత్నించి వారి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని చెప్పారు. స్మగ్లర్లకు శిక్ష పడటంతో పాటు వారి ఆస్తులు కూడా జప్తు చేసుకో పడతాయని తెలియజేసారు.

# నగదు బహుమతులను సేవా కార్యక్రమాలకు ఉపయోగించడం అభినందనీయం




**గూడూరు, (రాజధాని వార్తలు):** స్నేహితులు క్రీడా దృక్పథంతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి గెలుపొందిన నగదు బహుమతిని సేవా కార్యక్రమాలకు ఉపయోగించడం ఎంతో అభినందనీయమని రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు రాజనేని శ్రీనివాసులు నాయుడు పేర్కొన్నారు. శనివారం చిల్లకూరు మండలంలోని ఏరూరు గ్రామంలో ఉన్న శివ గణేష్ క్రీడా మైదానంలో మండల సీనియర్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధినేత రాజనేని శ్రీనివాసులు నాయుడు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్నేహితులంతా ఒకటిగా చేరి గత 17 సంవత్సరాలుగా మండలంలో క్రికెట్ టోర్నమెంటును నిర్వహిస్తూ గెలుపొందిన నగదును సేవా కార్యక్రమాలకు వినియోగించడం అభినందనీయమన్నారు. ప్రతి సంవత్సరం ఈ టోర్నమెంట్‌కు కావలసిన సహాయ సహకారాలను మా ట్రస్ట్ ద్వారా అందిస్తామని తెలియజేశారు. అనంతరం వివిధ జట్ల మధ్య క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కో ఫౌండర్ రాజనేని శిరీషమ్మ, ఆర్గనైజర్లు మధు, మోహన్, రఘు, చేవూరు నాగరాజు, హెచ్ఎం శివ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# దామోదర సంజీవయ్య రాజకీయ రంగంలో తనదైన ముద్ర వేశారు




**తిరుపతి, (రాజధాని వార్తలు):** భారతదేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడంతో పాటు రాజకీయరంగంలో తనదైన ముద్ర వేశారని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు పేర్కొన్నారు. శనివారం దామోదర సంజీవయ్య 105 వ జయంతి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జాయింట్ కలెక్టర్‌తో పాటు డిఆర్ఓ నరసింహులు, జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా జేసి దామోదర సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ దామోదర సంజీవయ్య భారతదేశంలోనే మొదటి దళిత ముఖ్యమంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండవ ముఖ్య మంత్రిగా పని చేశారన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం, తద్వారా విలువలతో కూడిన రాజకీయ నాయకుడిగా ఎదగడంతో 38 సం.ల అతి చిన్న వయసులోనే ముఖ్యమంత్రిగా అయ్యారన్నారు. నిబద్ధత, విలువలతో కూడిన రాజకీయ నాయకుడైన దామోదర సంజీవయ్యను ప్రజలందరూ గుర్తుంచుకోవాలని భావించి ఆయన జన్మదిన వేడుకలను నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. విద్యతో అభివృద్ధి సాధ్యమని డా.బి.ఆర్.అంబేద్కర్ నమ్మేవారని, తల్లిదండ్రులు తమ పిల్లలను ఖచ్చితంగా చదివించాలని, విలువలు, క్రమశిక్షణతో కూడిన విద్య ను అభ్యసించడం ద్వారా ఉన్నత స్థానాలకు చేరుకోగలమని, తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమానికి నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ ఆర్.సదాశివం, సుప్రీం కోర్టు అడ్వకేట్ నాగపట్ల రాజగోపాలు, ఎస్ వి యూనివర్సిటీ ఎంప్లాయీస్ యూనియన్ నుండి పరమశివం, ఎస్ సి అసోసియేషన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# డైమండ్ వరల్డ్ రికార్డ్ అవార్డ్ అందుకున్న డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్

**గూడూరు, (రాజధాని వార్తలు):** తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన డైమండ్ వరల్డ్ రికార్డ్ కార్యక్రమంలో గూడూరు పట్టణానికి చెందిన ప్రముఖ సామాజికవేత్త, సేవాదృక్పరుడు శ్రీకృష్ణ సేవా సమితి ఫౌండర్ చైర్మన్,జీవన్ దాన్ ఆర్గాన్ డోనార్ డాక్టర్ బండి శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) మరొక అరుదైన రికార్డ్ సాధించడం జరిగింది. మయూరి శ్యామ్ యాదవ్ చేసినటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు గుర్తించి డైమండ్ వరల్డ్ రికార్డ్ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డును తెలంగాణ మాజీ స్పీకర్ మధుసూదనాచారి, మాజీ పార్లమెంట్ సభ్యులు వేణుగోపాలచారి, ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ బింగి నరేందర్ గౌడ్‌ల చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మ్యూజిక్ డైరెక్టర్ సింగర్ లిరిక్ రైటర్ భోలే షావలి, ప్లే బ్యాక్ సింగర్ ప్రవీణ్ కుమార్, నిర్మాత విజయ్, చిత్ర ఈ పేపర్ ఎడిటర్ గుర్రపు విజయ్ కుమార్‌లు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ డైమండ్ వరల్డ్ రికార్డ్ ప్రెసిడెంట్ యస్‌కె విల్సన్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని అన్నారు. విద్య, వైద్యం, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించేదానికి స్ఫూర్తిని కలిగించిన నా తల్లిదండ్రులు కీర్తిశేషులు బండి వనమ్మ, బండి కృష్ణయ్య పాదాలకు నమస్కారాలు తెలియజేస్తున్నానని, నా కుటుంబ సభ్యుల సహకారానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని మయూరి శ్యామ్ యాదవ్ అన్నారు. అదేవిధంగా నేను చేయు సేవా కార్యక్రమాలు నాకు ఆశీస్సులు అందిస్తున్న ఆ దేవదేవుడు శ్రీకృష్ణ పరమాత్ముడు పాదపద్మము లకు నమస్కారములు అని తెలిపారు. సేవా కార్యక్రమాలు మయూరి స్వీట్స్, వనజా కృష్ణ కళ్యాణ మండపం సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ తెలిపారు.



# వృద్ధ నాయకులు అంటూ అవమానకరంగా మాట్లాడటం రాజకీయ అహంకారానికి పరాకాష్ట

**కందుకూరు, (రాజధాని వార్తలు):** కందుకూరు నియోజక వర్గంలో ప్రధాన పార్టీల నేతల మధ్య కొనసాగుతున్న మాటల యుద్ధంపై ఆమ్ ఆద్మీ పార్టీ కందుకూరు అసెంబ్లీ కన్వీనర్ నేతి మహేశ్వర రావు తీవ్రంగా స్పందించారు. కందుకూరులో డబ్బు రాజకీయాలు పరాకాష్టకు చేరుకున్నాయని, ఆ విషయమే నేడు ప్రధాన పార్టీలకు చెందిన నేతల భాషలో అహంకారంగా ప్రతిబింబిస్తోందని ఆయన విమర్శించారు. సీనియర్ నాయకులైన మానుగుంట మహేందర్ రెడ్డిని "వృద్ధ నాయకులు" అంటూ అవమానించడం డబ్బు రాజకీయాల తాలూకు గర్వానికి నిదర్శనమని అన్నారు. గతంలో ఇంటూరి నాగేశ్వరరావు కూడా తనను అవమానిస్తూ, తనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ హెచ్చరించారని, ఇదే భాషలో ఇటీవల బుర్ర మధుసూదన్‌ను కూడా హెచ్చరించారని గుర్తు చేశారు. ఇప్పుడు బుర్ర మధుసూదన్ రావు కందుకూరులో రోడ్ల అభివృద్ధి నిధులు తమ పార్టీ ఎన్నికల సమయంలో నాయకులను "కొనడానికి" ఖర్చు చేసినంత కూడా లేవని మాట్లాడటం డబ్బు రాజకీయాల అహంకారానికి పరాకాష్ట అని ఆయన నేరుగా వ్యాఖ్యానించారు. ప్రస్తుతం కందుకూరు నియోజకవర్గంలో అభివృద్ధి ఏ మేరకు జరిగిందో, బుర్రా ఎన్నికల సమయంలో నాయకులను కొనడానికి ఎంత వేచించారో వాస్తవాలను పోలీసు, ఇంటెలిజెన్స్ అధికారులు నిగ్గు తేల్చి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎన్నికల సమయంలో ఖర్చు చేసిన రాజకీయ నేతలపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఆయన స్పష్టం చేశారు. గతంలో దివి కొండయ్య చౌదరి, మానుగుంట ఆదినారాయణ రెడ్డి వంటి నాయకులు ప్రజాసేవ సిద్ధాంతంతో రాజకీయాలు నడిపారని, అవసరమైతే తమ భూములు పంచి వ్యక్తిగతంగా వర్గాను నిర్మించారని గుర్తు చేశారు. పోకూరులో కాంగ్రెస్ నాయకులు ఉన్నం లక్ష్మీ నరసింహం, టిడిపి నాయకులు ఘట్టమనేని చెంచు రామయ్య తమ తమ వర్గాలకు సేవ చేస్తూ రాజకీయాలు చేసేవారని తెలిపారు. చుండి గ్రామంలో బార్ని తగలబడిన రైతు "కాంగ్రెస్ నాయకులు సూర్య ఉంటే రెవెన్యూ అధికారులతో మాట్లాడి మాకు న్యాయం జరిగి ఉండేది" అన్న మాటలు గతంలో సమస్యలను పరిష్కరించే సామర్థ్యం ఉన్న నాయకులు రాజకీయాల్లో ఉన్నారనే విషయాన్ని గుర్తు చేస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం పంచాయతీ ప్రెసిడెంట్ పోటీకి 50 లక్షలు, ఎంపీటీసీకి 2 కోట్లు, జడ్పిటీసీకి 10 కోట్లు ఖర్చు చేయాల్సిన పరిస్థితి కనిపిస్తోందని విమర్శించారు. 50 కోట్లు ఖర్చు పెట్టాను, ఇంకా 100 కోట్లు ఖర్చు పెడతాను అనే రీతిలో అన్ని పార్టీల నాయకులు మాట్లాడటం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని అన్నారు. ఒకరిపై ఒకరు అవినీతి ఆరోపణలు చేసుకుంటూ ఉండటం చూస్తుంటే, ఖర్చు చేసిన డబ్బు తిరిగి వసూలు చేసుకునే రాజకీయాలే కొనసాగుతున్నాయని చెప్పారు. డబ్బు తీసుకొని ఓటు వేసే పరిస్థితి ఉన్నంత వరకు అవినీతి సహజమవుతుందని పేర్కొన్నారు. మద్యం కుంభకోణం, రేషన్ బియ్యం అక్రమ రవాణా, తిరుపతి లడ్డూ కల్తీ వంటి ఆరోపణలు అన్నీ కూడా ఇవి డబ్బు రాజకీయాల ఫలితమేనని అన్నారు. నిజంగా అవినీతి గురించి మాట్లాడాలంటే "డబ్బు రాజకీయం చేయము" అని ప్రకటించి మాట్లాడాలని సూచించారు. డబ్బు రాజకీయాల ప్రధాన ఉద్దేశ్యం సమాజానికి సేవ చేయాలనుకునే నాయకులను బయటకు నెట్టడమేనని విమర్శించారు. "నువ్వు కూడా 2000 కోట్లు సంపాదించి 200 కోట్లు ఖర్చు పెడితే ఎమ్మెల్యే అవుతావు" అని నాకు సలహా ఇస్తున్న పరిస్థితి అంటే డబ్బు లేకుంటే రాజకీయాల్లో నిలబడలేరనే అభిప్రాయం ప్రజల్లో పెరిగిందని చెప్పారు. అమెరికాతో జరిగిన ఒప్పందాలు రైతులపై ప్రభావం చూపుతాయని మాట్లాడింది నేనే, కొత్త కార్మిక చట్టాలపై స్పందించింది నేనే, గ్రామాల నుంచి వలసలపై, కేంద్ర బడ్జెట్‌లో గ్రామీణాభివృద్ధి నిధుల లేమిపై ప్రశ్నించింది నేనే, కరేడు రైతుల సమస్యలపై నిలబడింది నేనే, మాలకొండ జిందాల్ అంశంపై స్పందించింది నేనే, పోలీసుల వేధింపుల నుంచి రైతులకు అండగా నిలిచింది నేనే, పొగాకు రైతుల మద్దతు ధరపై మాట్లాడింది నేనే, బార్ని తగలబడినప్పుడు పరామర్శించింది నేనే అని మహేశ్వరరావు ముక్తసరిగా తెలిపారు. డబ్బు రాజకీయాల నుంచి సమస్యల జెండా రాజకీయం వైపు రాజకీయాలు మారితేనే ప్రజల సమస్యలకు పరిష్కారం సాధ్యమని అన్నారు. "రాజకీయ గవర్నెన్స్" పేరుతో ఎమ్మెల్యే చెప్పితేనే సీఎం రిలీఫ్, పోలీస్ కేసులు, రెవెన్యూ పనులు జరిగే పరిస్థితి వస్తే అది ప్రజాస్వామ్యం కాదని పేర్కొన్నారు. డబ్బు రాజకీయాలు పెరిగితే ప్రైవేట్ విద్య, ప్రైవేట్ ఆసుపత్రులు పెరిగి సాధారణ ప్రజలు విద్య, ఆరోగ్య భద్రతల నుంచి దూరమవుతారని హెచ్చరించారు. డబ్బు రాజకీయాల మాయలో పడితే ప్రజలు సమస్యల సుడిగుండంలో చిక్కుకు పోతారని ప్రతి ఒక్కరూ ప్రస్తుత నేతల అహంకార భాషను ఖండించాలని మహేశ్వరరావు పిలుపు నిచ్చారు.



# కాగడాలతో వీర జవాన్లకు నివాళులు




**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** 2019 ఫిబ్రవరి 14న పూల్వామా దాడిలో అమరులైన వీర జవానులకు కాగడాలతో ఘనంగా నివాళులు అర్పించారు. శనివారం సాయంత్రం పెద్దాపురం పట్టణంలో ఆంధ్ర దార్మిక సామాజిక పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీ పట్టణంలోని శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి మెయిన్ రోడ్డు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వరకు కొనసాగించారు. అక్కడ అమర వీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రేపాక ప్రసాద్, ఆంధ్ర ధార్మిక సామాజిక పరిషత్ రాష్ట్ర కార్యదర్శి రేపాక ప్రసాద్, పరిషత్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# బెస్ట్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సేవలు స్ఫూర్తిదాయకం

**గూడూరు, (రాజధాని వార్తలు):** బెస్ట్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అందరికీ స్ఫూర్తిదాయకమని తిరుపతి పార్లమెంటు జిల్లా తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణిరెడ్డి పేర్కొన్నారు. శనివారం బెస్ట్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బెస్ట్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు శనగ మౌళి కుమారుడైన లోక్షిత్ జన్మదినాన్ని పురస్కరించుకొని గూడూరు మండల పరిధిలోని చెన్నూరు జడ్‌పి బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు విద్యా సామగ్రిని ముఖ్య అతిథిగా హాజరైన మట్టం శ్రావణి రెడ్డి చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయురాలు మమోలా, వ్యాయామ ఉపాధ్యాయురాలకు అందించారు. ఈ సందర్భంగా శ్రావణి రెడ్డి మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులకు ప్రజలకు విద్యార్థులకు ముందుగా మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధినేత ఆత్మకూరు సురేష్, సంస్థ సభ్యులు ఎన్నో సంవత్సరాలుగా పదో తరగతి విద్యార్థులకు ఇలాంటి విద్యా సామగ్రి అందిస్తూ సహకారం అందించడం అభినందనీయమన్నారు. ఇలాంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమని పేర్కొంటూ అభినందనలు తెలిపారు. ఏ స్వచ్ఛంద సంస్థ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించినా ముందుగా గుర్తొచ్చేది చెన్నూరులోని బాలికల ఉన్నత పాఠశాలేనని అన్నారు. అటువంటి గుర్తింపు తీసుకు వచ్చిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కృషి చేస్తే తప్పకుండా విజయాలను సాధించగలరని చెప్పారు. పదో తరగతి విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వంటిదని, ఈ దశలో సాధించిన మంచి ఫలితాలు వారికి ఉన్నత విద్యలో మరింత ఉత్సాహాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా పట్టుదలతో చదివితే దేశ స్థాయిలో రాణించే స్థాయికి చేరుకోగలరని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి విద్యార్థులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉందన్నారు. సమాజంలో సేవాభావంతో ముందుకు వస్తున్న బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులను ఆమె అభినందించారు. విద్యార్థు లకు విద్యా సామగ్రి అందించడం ఎంతో గొప్ప కార్యక్రమమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. శనగ లోక్షిత్ పుట్టినరోజు పురస్కరించుకుని ఇలాంటి సేవా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని, లోక్షిత్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, క్రమశిక్షణతో చదువుకుంటేనే తమ లక్ష్యాలను చేరుకోగలరని సూచించారు. భవిష్యత్తులో వైద్యులు, ఇంజినీర్లు, అధికారులు అయ్యి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆత్మకూరు సురేష్, ఉపాధ్యక్షుడు బూదురు. గోపి, నిరంజన్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# తుడా చైర్మన్ కుమార్తె గెహిని రెడ్డి జన్మదిన వేడుకలు



**తిరుపతి, (రాజధాని వార్తలు):** తుడా చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్, తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి కుమార్తె కుమారి గెహిని రెడ్డి జన్మదిన వేడుకలు తిరుపతిలో అత్యంత వైభవంగా, సేవా దృక్పథంతో నిర్వహించబడ్డాయి. గెహిని రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని తిరుపతి గోవిందరాజుల స్వామి ఆలయం ఎదురుగా ఆంజనేయ స్వామి ఆలయం వద్ద స్థానిక ప్రజలకు మరియు నిరుపేదలకు భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆడంబరాలకు పోకుండా, సమాజ సేవలో భాగంగా తన కుమార్తె పుట్టినరోజును జరుపుకోవడం అభినందనీయమని స్థానికులు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో దాదాపు 2000 మందికి పైగా భక్తులు, స్థానికులు మరియు పేద ప్రజలు పాల్గొని భోజనం చేశారు. వచ్చిన ప్రతి ఒక్కరికీ ఎటువంటి ఇబ్బంది కలగకుండా స్వయంగా డాలర్స్ దివాకర్ రెడ్డి, తన కుటుంబ సభ్యులతో కలిసి వడ్డించారు. ఈ కార్యక్రమంలో తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ తన కుమార్తె గెహిని రెడ్డి ప్రతి ఏడాది ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా పుట్టిన రోజు జరుపుకోవడం తనకు ఎంతో సంతోషాన్ని ఇస్తుందని, ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఆమెపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, పలువురు కూటమి నాయకులు, డాలర్స్ దివాకర్ రెడ్డి అభిమానులు పాల్గొని, గెహిని రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call

## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ టి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎప్లానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం





**ఒంగోలు, (రాజధాని వార్తలు):** మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా సామాజిక సేవా దృక్పథంతో ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు ను నిర్వహిం చడం ప్రశంసనీయమని జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు అన్నారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం దోర్నాల పట్టణంలోని శ్రీశైలం రోడ్‌లో భక్తుల సౌకర్యార్థం మెడికల్ క్యాంపును డిఎస్పీ నాగరాజుతో కలిసి జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసి శ్రీనివాసులు మాట్లాడుతూ మానవతా దృక్పథంతో లక్షల రూపాయలు విలువ చేసే మెడిసిన్స్‌ను మూడు రోజుల పాటు నిరంతరం కాలి నడక, వివిధ అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న భక్తులకు ఉచితంగా అందజేయడం అభినంద నీయమని ట్రస్ట్ సభ్యులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి సేవలను అభినందించారు. డిఎస్పీ యు.నాగరాజు మాట్లాడుతూ శైవ క్షేత్రమైన శ్రీశైలానికి ఈ పండుగ సందర్భంగా లక్షల సంఖ్యలో భక్తులు పెద్ద ఎత్తున రాక పోకలు సాగిస్తుంటారని, ఇలాంటి పరిస్థితుల్లో వారికి యుద్ధ ప్రాతిపదికపై మందులను అందజేసి, ఆరోగ్యాలను కాపాడడం గొప్ప విషయమని అన్నారు. అలాగే శ్రీశైలం వెళ్ళే భక్తులు తమ వాహనాలను ట్రాఫిక్ రూల్స్‌కు అనుగుణంగా నడపాలని సూచించారు. ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ స్ఫూర్తితో తమ ట్రస్ట్ సేవా కార్యక్రమాలను అనేక సంవత్సరాలుగా కొనసాగిస్తున్నామని, అందులో భాగంగా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని అన్నారు.

దాదాపుగా రూ. 50 లక్షల విలువ చేసే మందులను ఈ సందర్భంగా రోగులకు అందిస్తున్నామని అన్నారు. ఫార్మా కంపెనీ లిమిటెడ్ ద్వారా స్వర్గీయ నాగిరెడ్డి జ్ఞాపకార్థం మందులను ఈ క్యాంపుకు అందించిన సహకారం మరువలేనిదని అన్నారు.

వెనుకబడిన ప్రాంతమైన మార్కాపురం జిల్లాలో తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరంతరం సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని ఆయన అన్నారు. ఈ మెడికల్ క్యాంపు కార్యక్రమానికి హాజరైన జేసీ పులి శ్రీనివాసులు, డిఎస్పీ యు.నాగరాజులకు ట్రస్ట్ సభ్యులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి శాలువా కప్పి, స్వామి వారి మెమెం టోలను అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తంగిరాల అశోక్ రెడ్డి, పిఏసీసీ అధ్యక్షులు బట్టు సుధాకర్ రెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు నరాల శ్రీనివాస రెడ్డి, పిచ్చయ్య, త్రిపురాంతకం మండల పార్టీ అధ్యక్షులు సముద్రాల మల్లికార్జున, కంభం మండలం పార్టీ అధ్యక్షులు బాదం కిషోర్, గిద్దలూరు పట్టణ పార్టీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ కుమార్, మహిళా నాయకురాలు మద్దెల లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నిక వాయిదా వేయడం దుర్మార్గం : ఎర్రబెల్లి దయాకర్ రావు

**మహబూబాబాద్ జిల్లా, (రాజధాని వార్తలు):** తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వాయిదా పడిన నేపథ్యంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికను వాయిదా వేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఆయన విమర్శించారు. విలేకరులతో మాట్లాడుతూ పరిస్థితులు సజావుగా ఉన్నప్పటికీ ఎన్నికను వాయిదా వేయడం దుర్మార్గమని ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ప్రజల తీర్పును గౌరవించకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ వైఖరిపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు పార్టీ తరఫున పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌ను సంప్రదించేందుకు ఫోన్ చేసినా స్పందించలేదని ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరోపించారు. తొర్రూర్ మున్సిపల్ ఎన్నిక వాయిదా నేపథ్యంలో జిల్లా రాజకీయాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# మాజీ మంత్రి అంబటి రాంబాబు చర్యలు హేయనీయం : మట్టం శ్రావణి రెడ్డి

**గూడూరు, (రాజధాని వార్తలు):** రాష్ట్ర మాజీ మంత్రి, వైకాపా నాయకులు అంబటి రాంబాబు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును అంబటి రాంబాబు మాట్లాడిన తీరు హేయనీయమని తిరుపతి పార్లమెంట్ జిల్లా తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాన్ని విధ్వంసాలు సృష్టించి, అవినీతి పాలకులుగా దోచుకున్నారని విమర్శించారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడినట్లు గుర్తించి న్యాయస్థానాలు అంబటి రాంబాబును జైల్‌కి పంపితే తగ్గేదిలే అంటూ సినిమా డైలాగులు చెప్పడం వైకాపా నాయకులను రెచ్చగొట్టేలా ఉందని విమర్శించారు. గుంటూరులో అంబటి రాంబాబు వ్యవహారం ప్రజల గమనిస్తున్నారని భవిష్యత్తులో గుణపాఠం చెప్తారని తెలిపారు. ఇకనైనా రాజకీయాలను రాజకీయాలను చూడాలని వ్యక్తిగతంగా మాట్లాడితే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమంలో కూటమి ప్రభుత్వం ముందుకు దూసుకుపోతుందని



ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నూరు శాతం అమలుపరిచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలా చూస్తున్నారని అన్నారు.

# పంజాగుట్ట గోల్డ్ చోరీ కేసు.. ప్రధాన నిందితుడు అతనే..




**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** పంజాగుట్టలోని ప్రముఖ జ్యువెలరీ షోరూంలో జరిగిన బంగారం చోరీ కేసును పంజాగుట్ట పోలీసులు ఛేదించారు. మూడు రోజుల క్రితం జరిగిన ఈ ఘటనలో దుండగులు సుమారు ఒక కిలో బంగారం బిస్కెట్లను దొంగతనం చేశారు. ఈ షాపులో గత కొంతకాలంగా సేల్స్‌మెన్‌గా పనిచేస్తున్న గోపాలకృష్ణ అనే ఉద్యోగి ఈ చోరీలో ప్రధాన నిందితుడని పోలీసులు తెలిపారు. దుకాణంలో బంగారం బిస్కెట్లను రోజూ తన షూస్, సాక్స్‌లలో దాచుకుని తరలిస్తున్నట్లు గుర్తించారు. దుకాణ యాజమానులు, సిబ్బందికి అనుమానం రావడంతో సీసీ టీవీ ఫుటేజ్‌ను పరిశీలించగా అసలు విషయం బయటపడింది. గోపాలకృష్ణ బంగారం బిస్కెట్లను దొంగతనంగా తీసుకుపోతున్నట్లు సీసీటీవీ ఫుటేజ్‌లో స్పష్టంగా ఉంది. ఈ ఆధారాలతో పోలీసులు దర్యాప్తు చేపట్టి ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో ప్రధాన నిందితుడు గోపాల కృష్ణతో పాటు మరికొందరు సహచరులు ఉన్నారని తెలుస్తోంది. చోరీకి గురైన దాదాపు ఒక కిలో బంగారం బిస్కెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మొత్తం విలువ రూ. కోటికిపైగా ఉంటుందని అంచనా. ఈ చోరీపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan